


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 204 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు సోమవారం 30 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :204 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE MON 30 MARCH 2026 PRICE :

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఆ బాధ్యతను లోకేశ్ కు అప్పగిస్తున్నా

- టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం
- మంగళగిరిలో ఘనంగా వేడుకలు
- కార్యకర్తలను దూరంగా పెట్టే నేతలను తాను దూరంగా పెడతానన్న చంద్రబాబు
- పార్టీ కోసం కష్టపడే వారికే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని హామీ
- కష్టపడే వారిని గుర్తించే బాధ్యతను నారా లోకేశ్ కు అప్పగించిన సీఎం



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది అని, వారిని నిర్లక్ష్యం చేసే నాయకులను తాను ఉపేక్షించబోనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. "కార్యకర్తలను దూరంగా ఉంచే నేతలను నేను దూరంగా ఉంచుతా. కార్యకర్తలను ఇబ్బంది పెట్టే నాయకులు మాకు అవసరం లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ గుర్తుపై గెలిచి ఎమ్మెల్యేలు, మంత్రులు అయిన ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఈసారి వినూత్నంగా వేదికపై కార్యకర్తలను కూర్చోబెట్టి, సీనియర్ నేతలు సభికుల్లో కూర్చోవడం ద్వారా 'కార్యకర్తే అధినేత' అనే నినాదానికి ఆచరణాత్మక రూపాన్ని ఇచ్చారు.

ఎవరు బాగా పనిచేస్తే వారే ప్రజాప్రతినిధులు అవుతారు

భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే పదవులు వస్తాయని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. "రాబోయే రోజుల్లో డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా 50 శాతం సీట్లు పెరగనున్నాయి. 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయి. పార్టీ కోసం ఎవరు బాగా పనిచేస్తే వారే ప్రజాప్రతినిధులవుతారు. క్రమశిక్షణతో పనిచేసి పార్టీని బలోపేతం చేయండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను, నేతలను గుర్తించే కీలక బాధ్యతను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు అప్పగిస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు వ్యక్తిగత ప్రవర్తన నుంచి ప్రతి అంశంలోనూ పార్టీ బ్రాండ్‌ను నిలిపేలా ఆదర్శంగా ఉండాలని సూచించారు.

**చరిత్ర, వర్తమానం, భవిష్యత్ టీడీపీదే**

తెలుగుదేశం పార్టీ ప్రస్థానాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. "టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రతి అడుగూ సంచలనమే, ప్రతి నిర్ణయమూ ప్రజాక్షేమమే. నాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా బర్తరఫ్ చేస్తే, ప్రజలే రోడ్లపైకి వచ్చి ఉద్యమించి తిరిగి అధికారాన్ని కట్టబెట్టారు. 40 ఏళ్ల క్రితం టీడీపీ తెచ్చిన రూ.2కే కిలో బియ్యం పథకమే నేటి జాతీయ ఆహార భద్రతా చట్టానికి స్ఫూర్తి. మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వంటివి మనమే దేశానికి పరిచయం చేశాం.

- మిగతా2లో

## వినూత్న రీతిలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం...

- మంగళగిరిలో ఘనంగా జరిగిన టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం
- ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- నూతన పంథాలో వేడుకలు.. వేదికపైకి సామాన్య కార్యకర్తలు
- కార్యకర్తే పార్టీకి అధినేత అనే నినాదానికి పెద్దపీట వేసిన అధిష్టానం
- పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తూ సభ నిర్వహణ



పెన్ పవర్ డెస్క్: తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈసారి వినూత్న పంథాలో, కార్యకర్తలకే అగ్రతాంబూలం ఇస్తూ పార్టీ అధిష్టానం ఈ సభను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై



- మిగతా2లో




## గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు

- భారత్ తీరం వైపు వస్తున్న రెండు భారీ ఎల్పీజీ నౌకలు
- సుమారు 94,000 టన్నుల ఎల్పీజీతో ప్రయాణం
- గల్ఫ్ ప్రాంతంలో భారత నావికులు, నౌకలు క్షేమంగా ఉన్నారని కేంద్రం ప్రకటన
- ఇప్పటివరకు 942 మంది భారత నావికుల తరలింపు
- పరిస్థితిని పర్యవేక్షిస్తున్న డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్

- మిగతా2లో




## తమిళనాడు ఎన్నికలు: యూత్ కోసం విజయ్ స్పెషల్ అజెండా


- తమిళ యువత కోసం 10 సూత్రాల ఎజెండాను ప్రకటించిన నటుడు విజయ్
- అధికారంలోకి వస్తే అమలు చేస్తామని, ఇది తన గ్యారంటీ అని స్పష్టీకరణ
- డ్రగ్స్ రహిత తమిళనాడు, విద్య కోసం రూ.20 లక్షల వరకు పూచీకత్తు లేని రుణం
- ప్రభుత్వ ఉద్యోగాలకు వార్షిక క్యాలెండర్, నిరుద్యోగ యువతకు ఆర్థిక సాయం
- స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు ప్రోత్సాహకాలు

- మిగతా2లో

## కార్యకర్తలకు చంద్రబాబు, లోకేశ్ ఆత్మీయ విందు, ఘనసత్కారం...

- టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం
- సీనియర్ కార్యకర్తలకు నివాసంలో ఆత్మీయ విందు ఇచ్చిన చంద్రబాబు, లోకేశ్
- కార్యకర్తల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న అధినేత
- పార్టీ కోసం చేసిన త్యాగాలు మరువలేనివన్న ముఖ్యమంత్రి
- కొత్త బట్టలు, శాలువాలతో కార్యకర్తలకు సత్కారం


- మిగతా2లో



## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు.. కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

- పశ్చిమాసియా సంక్షోభంలో భారతీయులను ఆదుకున్న గల్ఫ్ దేశాలు
- విమాన సర్వీసులు నిలిచినప్పుడు తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు
- బలమైన దౌత్య సంబంధాల వల్లే ఇది సాధ్యమైందన్న ప్రధాని మోదీ

- మిగతా2లో




## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి... గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

- అక్రమ మైనింగ్ ఆరోపణలపై మంత్రి పొంగులేటిని తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
- గన్ పార్క్ వద్ద ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్, హరీశ్ రావు నిరసన
- రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై సభా సంఘంతో విచారణకు పట్టు
- మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపణ
- ప్రభుత్వం స్పందించకుంటే గవర్నర్‌ను ఆశ్రయిస్తామని హెచ్చరిక




పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి

- మిగతా2లో



## ఈ ఎమోషనల్ డైలాగుల వల్ల అమరావతి రైతులకు న్యాయం జరగదు

- అమరావతి రైతులకు న్యాయం చేయాలంటూ విజయసాయిరెడ్డి ట్వీట్
- అమరావతి రైతులకు ప్లాట్లతో పాటు అదనపు పరిహారం ఇవ్వాలని డిమాండ్
- 11 ఏళ్లలో ఒక్కరైనా ఇల్లు కట్టుకోగలిగారా అని ప్రశ్న
- పేదలకు గతంలో ఇచ్చిన 50 వేల ఇళ్ల పట్టాలు పునరుద్ధరించాలని స్పష్టీకరణ
- భూములిచ్చిన వారికే న్యాయం జరగకుంటే రాజధాని ఎవరికని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసా యిరెడ్డి ఏపీలోని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు


- మిగతా2లో

## ఆకివీడు రామాలయ పునర్నిర్మాణంపై రఘురామ కీలక ప్రకటన

- ఆకివీడులోని పురాతన రామాలయం పునర్నిర్మాణం
- కృష్ణశిలతో నిర్మిస్తామని ప్రకటించిన రఘురామకృష్ణరాజు
- 8 శతాబ్దాలు చెక్కుచెదరకుండా నిర్మాణం ఉంటుందని వెల్లడి
- ప్రముఖ స్థపతి ఈమని శివనాగిరెడ్డి నేతృత్వంలో పనులు
- ఇటీవల ఇదే ఆలయం వద్ద రఘురామపై దాడి యత్నం

పెన్ పవర్ డెస్క్:ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కీలక ప్రకటన చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పెదపేటలోని పురాతన రామాలయాన్ని పునర్నిర్మించనున్నట్లు తెలిపారు. ఇటీవల శ్రీరామనవమి రోజున తనపై దాడికి

- మిగతా2లో



## పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'... ఇది కేంద్ర వైఫల్యమే



- పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'... ఇది కేంద్ర వైఫల్యమే: జైరాం రమేశ్
- పాక్‌కు అమెరికా ఆమోదం.. మోదీ సర్కార్ విదేశాంగ వైఫల్యమేనన్న కాంగ్రెస్
- పాకిస్థాన్ 'మధ్యవర్తి'గా మారిందంటూ కేంద్రంపై జైరాం రమేశ్ విమర్శ
- కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టిన బీజేపీ
- జైశంకర్ వ్యాఖ్యలకు మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ మద్దతు
- 'దళారీ' పదం చుట్టూ తిరుగుతున్న రాజకీయ వివాదం

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# కిమ్ టార్గెట్ అమెరికా

ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ అమెరికాను లక్ష్యంగా చేసుకునే క్షిపణుల సామర్థ్యాన్ని స్వయంగా పరీక్షించారు. అధిక సామర్థ్యంతో పనిచేసే ఘన ఇంధన ఇంజిన్ భూమిపై చేసిన పరీక్షను స్వయంగా వీక్షించారు. ఇది దేశ వ్యూహాత్మక సైనిక సామర్థ్యాన్ని పెంచే కీలక అభివృద్ధి అని ఆయన ప్రశంసించినట్లు అధికార వార్తా సంస్థ కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ఆదివారం వెల్లడించింది. ఈ పరీక్ష అమెరికా ప్రధాన భూభాగాన్ని చేరగల క్షిపణుల సామర్థ్యాన్ని పెంచి, ఆయుధ సంపత్తిని విస్తరించాలనే కిమ్ సంకల్పాన్ని సూచిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఉత్తర కొరియా పార్లమెంట్‌లో కిమ్ చేసిన ప్రసంగంలో దేశాన్ని శాశ్వత అణు శక్తిగా నిలబెట్టే దిశగా అడుగులు వేస్తామని చెప్పారు. మధ్యప్రాచ్య యుద్ధాన్ని ప్రస్తావిస్తూ అమెరికాపై 'రాష్ట్ర ఉగ్రవాదం, దాడి ధోరణి' ఆరోపణలు చేశారు. కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం కార్బన్ ఫైబర్ పదార్థంతో అప్‌గ్రేడ్ చేసిన ఈ కొత్త ఇంజిన్ గరిష్ఠంగా ఒత్తిడి 2,500 కిలోటన్నులుగా నమోదైంది. సెప్టెంబరులో జరిగిన ఇలాంటి ఘన ఇంధన ఇంజిన్ పరీక్షలో ఇది సుమారు 1,971 కిలోటన్నులుగా ఉండేది.

ఇంజిన్ శక్తిని పెంచడం వెనుక ఒకే క్షిపణిలో అనేక అణు వార్‌హెడ్‌లను అమర్చి, అమెరికా రక్షణ వ్యవస్థలను దాటిచెప్పే అవకాశాన్ని పెంచాలనే యత్నం ఉన్నట్లు పరిశీలకులు చెబుతున్నారు. పరీక్ష ఎప్పుడు, ఎక్కడ జరిగింది అనే వివరాలు కెసీఎన్ఏ వెల్లడించలేదు. ఐదేళ్ల సైనిక విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ పరీక్ష నిర్వహించినట్లు తెలిపింది. ఈ ప్రణాళికలో "వ్యూహాత్మక దాడి సామర్థ్యాల" మెరుగుదల ప్రధాన లక్ష్యమని పేర్కొంది. దీనర్థం అమెరికా ఖండాన్ని లక్ష్యంగా చేసుకున్న అణు సామర్థ్యంతో కూడిన అంతర్మహాద్వీప క్షిపణుల అభివృద్ధి అని అర్థమవుతోంది. కిమ్ తాజా ఇంజిన్ పరీక్ష దేశ వ్యూహాత్మక సైనిక బలాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తుందని వ్యాఖ్యానించినట్లు కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఇటీవలి సంవత్సరాల్లో ఉత్తర కొరియా పలు రకాల అంతర్మహాద్వీప క్షిపణులను ప్రయోగించింది. ఘన ఇంధన క్షిపణులు ముందస్తు గుర్తింపును కష్టతరం చేస్తాయి. పాత ద్రవ ఇంధన క్షిపణులను ప్రయోగానికి ముందు ఇంధనం నింపాల్సి రావడం వల్ల అవి ఎక్కువసేపు సిద్ధంగా ఉండలేవు.

**ట్రంప్ తో చర్చల తర్వాత వేగం...**

కొంతమంది విదేశీ నిపుణుల అభిప్రాయం ప్రకారం వాతావరణంలో తిరిగి ప్రవేశించే సమయంలో వార్‌హెడ్‌లు ఎదుర్కొనే తీవ్ర పరిస్థితులను తట్టుకునే సాంకేతిక సామర్థ్యం ఇంకా ఉత్తర కొరియాకు పూర్తిగా సిద్ధం కాలేదని అంటున్నారు. అయితే మరికొందరు దీన్ని ఖండిస్తూ, ఎన్నేళ్లుగా అణు, క్షిపణి కార్యక్రమాలు కొనసాగుతున్నందున ఈ సవాళ్లను అధిగమించి ఉండవచ్చని భావిస్తున్నారు. 2019లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో కిమ్ జరిపిన చర్చలు విఫలమైన తర్వాత ఉత్తర కొరియా అణు ఆయుధ విస్తరణపై మరింత దృష్టి పెట్టింది. ఫిబ్రవరిలో జరిగిన వర్కర్స్ పార్టీ సమావేశంలో ట్రంప్‌తో సంభాషణలకు తలుపులు తెరిచే అవకాశం ఉందని కిమ్ చెప్పినా, ముందుగా అణు నిరాయుధీకరణను షరతుగా పెట్టవద్దని వాషింగ్టన్‌కు సూచించారు.

## ఈ ఎమోషనల్ డైలాగుల వల్ల అమరావతి రైతులకు న్యాయం జరగదు

- మొదటి పేజి తరువాయి

గతంలో ఇస్తామన్న నివాస, వాణిజ్య ప్లాట్లతో పాటు, 2013 భూసేకరణ చట్టం ప్రకారం అదనంగా నష్టపరిహారం కూడా చెల్లించాలని కోరారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."ఒక రైతుగా అడుగుతున్నా. నా అమరావతి రైతు సోదరుల కోసం అధికారపార్టీని అడుగుతున్నా. 2015లో ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చిన రైతుల్లో ఎవరైనా వారికి కేటాయించిన ప్లాట్‌లో ఇల్లు కట్టుకోగలిగారా? వారిలో ఏ ఒక్క రైతు అయినా వారికి ఇచ్చిన కమర్షియల్ స్థలంలో ఒక షాపింగ్ కాంప్లెక్స్ కట్టగలిగారా? ఈ 11 ఏళ్ళ కాలంలో వారికి కేవలం ఏడాదికి ఇంత అని నామమాత్రంగా డబ్బు ఇవ్వటం వల్ల కలిగిన లాభం ఏమిటి? రైతుల త్యాగాలు వెల కట్టలేనివి అని నిన్న శాసన సభలో పలువురు సభ్యులు చెప్పారు. ఈ ఎమోషనల్ డైలాగుల వల్ల రైతులకు న్యాయం జరగదు. భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటికి అయినా ఇంతకు ముందు మీరు ఇస్తాం అన్న ఇళ్ల స్థలం, కమర్షియల్ స్థలం మాత్రమే కాకుండా, అదనంగా ఫెయిర్ కాంపిన్సేషన్ చట్టం 2013 ప్రకారం నష్ట పరిహారం ఇవ్వండి. అసైన్డ్ భూముల విషయంలో ఒరిజినల్ హక్కుదారులకే నష్ట పరిహారం ఇవ్వండి. అలాగే మరో విషయాన్ని కూడా అడుగుతున్నా, నిరుపేదలకు గత ప్రభుత్వం కేటాయించిన 50 వేల ఇళ్ల పట్టాలను మీరెందుకు రద్దు చేశారు? ఆ ప్లాట్లను ఆ నిరుపేదలకే తిరిగి ఇవ్వండి. ఒక వైపు లక్షల కోట్లతో రాజధాని కడతాం అంటున్నారు. మీరు కట్టండి కానీ, ఆ భూములు ఇచ్చిన రైతులకే న్యాయం చేయనట్టయితే, ఆ నిర్మించే భారీ భవనాల పునాదులు ఎవరి భూముల్లో నిర్మిస్తున్నారో వారికే సంతృప్తి, సంతోషం కలిగించనట్టయితే ఏమిటి ప్రయోజనం? అలా నిర్మించే రాజధాని వల్ల ఏ ధనికులకి, బూర్జువాలకి లాభం కలుగుతుందో ప్రజలు కూడా ఆలోచన చేస్తారని మీరు కూడా గమనించండి" అంటూ విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# ఆ బాధ్యతను లోకేశ్ కు అప్పగిస్తున్నా

- మొదటి పేజి తరువాయి

డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు బాటలు వేశాం. బీసీలకు రాజ్యాధికారం, ఎస్సీలకు వర్గీకరణ, ఎస్టీలు, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేశాం" అని వివరించారు.

**టీడీపీని ఫినిష్ చేస్తామన్నారు... వాళ్లే ఫినిష్ అయ్యారు**

పార్టీ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను, సవాళ్లను ఎదుర్కొన్నామని చంద్రబాబు అన్నారు. "టీడీపీని ఫినిష్ చేస్తామన్న వారే ఫినిష్ అయ్యారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు, ప్రాణాలు కోల్పోయారు. నాపై అలిపిరిలో హత్యాయత్నం జరిగింది. 2019-24 మధ్య కాలంలో నన్ను కూడా అక్రమంగా జైల్లో పెట్టారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేశ్ యువగళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకున్నారు. అయినా కార్యకర్తల అండతోనే ముందుకు సాగాం. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాల ఫలితమే" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చంద్రయ్య అనే కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుని, ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చామని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**'సూపర్ సిక్స్'తో సంక్షేమ పాలన**

2024 ఎన్నికల్లో బీజేపీ-జనసేనతో కలిసి చారిత్రక విజయం సాధించామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. దేశంలోనే ఎవరూ ఇవ్వని విధంగా రూ.4,000 సామాజిక పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి పథకాలను అమలు చేస్తున్నాం. డీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టాం. తాజాగా 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చాం. చెప్పినట్టుగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా పరిశ్రమలను ఆకర్షిస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి, నిలబెట్టుకున్నాం. ఈ ఏడాది కూడా పెంచం, భవిష్యత్తులోనూ పెంచబోం" అని స్పష్టం చేశారు.

**ఒకే రాజధాని.. అభివృద్ధి ప్రణాళిక**

రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికపై చంద్రబాబు స్పష్టతనిచ్చారు. "పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతిలో గతంలో ప్రారంభించిన పనులను 2028 ఆగస్టు నాటికి పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాం. అమరావతి దేవతల రాజధాని కాబట్టి కొందరు రాక్షసులకు ఇష్టం లేదు. ఇక మూడు ముక్కలాట లేదు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అదే అమరావతి" అని పునరుద్ఘాటించారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ, వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**వేదికపై కార్యకర్తలు.. సరికొత్త పంథా**

ఈసారి ఆవిర్భావ దినోత్సవ సభలో ఒక ప్రత్యేకత చోటుచేసుకుంది. 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ, పార్టీ కోసం కష్టపడిన 19 మంది సామాన్య కార్యకర్తలను వేదికపై ఆసీనులను చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ నాయకులు సభికుల మధ్య కూర్చున్నారు. సభా నిర్వహణ బాధ్యతలను యువ నాయకురాలు కావలి గ్రీష్మకు అప్పగించారు. ఈ సందర్భంగా అండమాన్ నికోబార్ దీవుల నుంచి టీడీపీ నేతలు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అంతకుముందు, చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించారు. పార్టీ బలోపేతానికి పునరంకితమవుతామని కార్యకర్తలతో కలిసి ఆయన ప్రతిజ్ఞ చేశారు.

## కార్యకర్తలకు చంద్రబాబు, లోకేశ్ ఆత్మీయ విందు, ఘనసత్కారం...

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేశ్ తమ నివాసంలో పార్టీ సీనియర్ కార్యకర్తలకు ఆత్మీయ విందు ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి నిరంతరం సేవలందిస్తున్న సీనియర్లను ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ విందుకు హాజరైన ప్రతి కార్యకర్త వద్దకు వెళ్లి వారి ఆరోగ్య, కుటుంబ పరిస్థితులను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం కార్యకర్తలు చేసిన పోరాటాలు, త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వారి సేవలను ఆయన కొనియాడారు.తమను కుటుంబ సభ్యులుగా భావించి, స్వయంగా ఇంటికి ఆహ్వానించి విందు ఇవ్వడం జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. అధినేత చూపిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం, విందుకు హాజరైన కార్యకర్తలందరినీ చంద్రబాబు, లోకేశ్ కొత్త బట్టలు పెట్టి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు.. కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయినప్పుడు, వేలాది మంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిదని ప్రధాని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు.

గల్ఫ్ దేశాలతో భారత్‌కు ఉన్న బలమైన దౌత్య సంబంధాల వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా వేలాది మందిని సురక్షితంగా తీసుకురాగలిగామని ప్రధాని మోదీ వివరించారు. "కష్టకాలంలో ఆదుకున్న గల్ఫ్ దేశాల నాయకులకు భారత్ ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా, గల్ఫ్ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ కార్మికులు, వారి కుటుంబాల భద్రతను పర్యవేక్షిస్తున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు కూడా ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

## పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'... ఇది కేంద్ర వైఫల్యమే

ఒకప్పుడు ఏకాకిగా ఉన్న పాకిస్థాన్‌కు, పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో అమెరికా నుంచి కొత్తగా గౌరవం, మధ్యవర్తి హోదా లభించడంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. ఇది ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధాన వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించింది.

కాంగ్రెస్ సీనియర్ నేత, పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ మాట్లాడుతూ... గతంలో క్లింటన్, బుష్, ఒబామా, బైడెన్ వంటి అమెరికా అధ్యక్షులు పాకిస్థాన్‌తో కఠినంగా వ్యవహరించారని గుర్తుచేశారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత అంతర్జాతీయంగా ఏకాకిగా మారిన పాక్‌కు ఇప్పుడు ట్రంప్ హయాంలో కొత్త ఆదరణ లభించిందన్నారు. "భారత్ సైనికపరంగా 'ఆపరేషన్ సిందూర్'లో విజయం సాధించినా, దాన్ని దౌత్యపరంగా సద్వినియోగం చేసుకోవడంలో మోదీ ప్రభుత్వం విఫలమైంది. విదేశాంగ మంత్రి జైశంకర్ మాటల్లో చెప్పాలంటే పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'గా మారింది. ఇది మోదీ ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనం" అని జైరాం రమేశ్ విమర్శించారు.

కాంగ్రెస్ ఆరోపణలను బీజేపీ గట్టిగా తిప్పికొట్టింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడుతూ... ప్రధాని మోదీ దేశ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారని, కానీ కాంగ్రెస్ నిరంతరం దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను 'దళారీ' అని పిలిచినందుకు విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన అభినందించారు.

ఇటీవల మార్చి 25న జరిగిన అఖిలపక్ష సమావేశంలో విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ "భారత్ ఎప్పటికీ 'దళారీ' దేశంగా ఉండబోదు" అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఇదే 'దళారీ' పదం చుట్టూ కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

## తమిళనాడు ఎన్నికలు: యూత్ కోసం విజయ్ స్పెషల్ అజెండా

తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్, యువతనే లక్ష్యంగా చేసుకుని కీలకమైన అడుగులు వేస్తున్నారు. ఆదివారం నుంగంబాక్కంలో జరిగిన ఓ కార్యక్రమంలో, రాష్ట్ర యువత భవిష్యత్తును మార్చేందుకు ఉద్దేశించిన 10 పాయింట్ల సమగ్ర యూత్ అజెండాను ఆయన ఆవిష్కరించారు. తాము అధికారంలోకి వస్తే ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, ఇవి కేవలం వాగ్దానాలు కావని, ఒక 'గ్యారెంటీ' అని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక హామీ కాదు, ఇది టీవీకే గ్యారెంటీ... మీ సోదరుడు విజయ్ గ్యారెంటీ" అని యువతతో నేరుగా సామాజిక ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యపై స్పందిస్తూ, విద్య, ఉపాధి, పాలన సంస్కరణలే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**విజయ్ ప్రకటించిన ముఖ్య హామీలు ఇవే:**

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం 'తమిళనాడు రిక్రూట్‌మెంట్ అకౌంటబిలిటీ అండ్ ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్' తీసుకొస్తామని విజయ్ తెలిపారు. దీని ద్వారా ప్రతి ఏటా ఉద్యోగాల భర్తీకి ఒక స్థిరమైన క్యాలెండర్ విడుదల చేసి, ఏడాదిలోగా నియామక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు, 25 ఏళ్లు పైబడిన పట్టభద్రులకు నెలకు రూ. 4,000, డిప్లొమా, ఐటీఐ పూర్తి చేసినవారికి రూ. 2,500 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారు.

ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో 'ఎడ్యుకేషన్ గ్యారెంటీ స్కీమ్' కింద రూ. 20 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు అందిస్తామన్నారు. అలాగే, ఏటా ఐదు లక్షల మంది యువతకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి, గ్రాడ్యుయేట్లకు రూ. 10,000, డిప్లొమా హోల్డర్లకు రూ. 8,000 స్టైఫండ్ ఇస్తామని చెప్పారు.

యువతలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు రూ. 25 లక్షల వరకు రహిత రుణాలు అందిస్తామన్నారు. అలాగే, కనీసం 75% స్థానికులకు ఉద్యోగాలు కల్పించే కంపెనీలను ప్రోత్సహించడానికి "తమిళ్ ఎంప్లాయ్‌మెంట్ క్రెడిట్ సిస్టమ్" ప్రవేశపెడతామని తెలిపారు. "మత్తుపదార్థాల రహిత తమిళనాడు"ను నిర్మించడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని విజయ్ స్పష్టం చేశారు. ఇందుకోసం కఠినమైన చట్టాలు తీసుకురావడంతో పాటు, పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ-డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా స్థానిక సంస్థల్లో 'చీఫ్ మినిస్టర్స్ పీపుల్ సర్వీస్ అసోసియేట్స్'గా యువతను నియమించి, వారికి నెలకు రూ. 18,000 గౌరవ వేతనం ఇస్తామన్నారు.

విధాన రూపకల్పనలో యువత భాగస్వామ్యం కోసం 'యూత్ అడ్వైజరీ కౌన్సిల్' ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వీటితో పాటు, 1.5 లక్షల మంది యువతకు 'క్రియేటర్-ప్రెన్యూర్' కార్యక్రమం కింద మూలధనం, రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు వంటివి తన అజెండాలో ఉన్నాయని విజయ్ వివరించారు. ఈ ప్రకటనలన్నీ తమిళనాడు యువత భవిష్యత్తును సురక్షితం చేయడానికేనని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ యువత కేంద్రంగానే రాజకీయాలు చేస్తుందని విజయ్ స్పష్టం చేశారు.

## గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు

గల్ఫ్ ప్రాంతం నుంచి రెండు భారీ ఎల్పీజీ క్యారియర్లు సురక్షితంగా భారత్ తీరం వైపు ప్రయాణిస్తున్నాయి. బీడబ్ల్యూ టీవైఆర్, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ అనే ఈ నౌకల్లో సుమారు 94,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ఈ మేరకు ఆదివారం కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, బీడబ్ల్యూ టీవైఆర్ నౌక మార్చి 31న ముంబైకి, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ నౌక ఏప్రిల్ 1న న్యూ మంగళూరుకు చేరుకోనున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నౌకలు, నావికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, గత 24 గంటల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 18 భారత నౌకలు, 485 మంది భారత నావికులు ఉన్నట్లు తెలిపింది.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీ షిప్పింగ్), నౌకల యజమానులు, భారత రాయబార కార్యాలయాలతో కలిసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ 24ఐ7 పనిచేస్తోందని, ఇప్పటివరకు 942 మంది నావికులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయపడిందని పేర్కొంది. గత 24 గంటల్లో నలుగురు నావికులను తరలించిన్నట్టు తెలిపింది.భారత్‌లోని అన్ని ఓడరేవుల్లో కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయని, ఎక్కడా రద్దీ లేదని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. విదేశాంగ శాఖ, ఇతర సముద్రయాన భాగస్వాములతో కలిసి నావికుల సంక్షేమం, నిరంతరాయ సముద్ర కార్యకలాపాల కోసం కృషి చేస్తున్నట్లు తెలిపింది. గల్ఫ్, పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సహాయం కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, 24ఐ7 హెల్ప్‌లైన్‌లు పనిచేస్తున్నాయని విదేశాంగ శాఖ వివరించింది.

## ఆకివీడు రామాలయ పునర్నిర్మాణంపై రఘురామ కీలక ప్రకటన

- మొదటి పేజి తరువాయి

యత్నం జరిగిన ప్రదేశంలోనే ఈ ఆలయాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్నట్లు వెల్లడించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ మేరకు ఆయన ఆదివారం నాడు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రముఖ హిందూ సంస్థల ఆధ్వర్యంలో, సుప్రసిద్ధ స్థపతి (శిల్పకళా నిపుణుడు) డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి గారి నేతృత్వంలో ఈ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. శిల్పకళ, వాస్తు, ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా పూర్తిగా కృష్ణ శిలతో ఆలయాన్ని నిర్మిస్తామని, కనీసం 8 శతాబ్దాల పాటు చెక్కుచెదరని విధంగా ఈ నిర్మాణం ఉంటుందని రఘురామ వివరించారు.త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఇదే ఆలయం వద్ద రఘురామకృష్ణరాజుపై కొందరు దాడికి యత్నించిన ఘటన కలకలం రేపడం తెలిసిందే.

## వినూత్న రీతిలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం...

- మొదటి పేజి తరువాయి

భారీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ ఆవిర్భావ సభను "కార్యకర్తే అధినేత" అనే నినాదాన్ని ప్రతిబింబించేలా నిర్వహించడం విశేషం. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన 19 మంది సామాన్య కార్యకర్తలను వేదికపై కూర్చోబెట్టి గౌరవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వంటి సీనియర్ నేతలు సభికుల మధ్యలో ఆశీనులయ్యారు. గత ప్రభుత్వ హయాంలో వేధింపులు ఎదుర్కొన్న వారికి, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వారికి ఈ వేదికపై ప్రాధాన్యం ఇచ్చారు.సభా నిర్వహణ బాధ్యతలను యువ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మకు అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కార్యకర్తలు పార్టీతో తమకున్న అనుబంధాన్ని, తాము చేసిన సేవను భావోద్వేగంతో పంచుకున్నారు. తమ లాంటి సామాన్య కార్యకర్తలను గౌరవించే ఏకైక పార్టీ టీడీపీనేనని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి... గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

- మొదటి పేజి తరువాయి

చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు నగదు అందజేసిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 29**

కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావుని కనిగిరి అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు ఆదివారం శీలవారిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణం లోని ఒంగోలు బస్టాండ్ లో నూతనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తమ వంతు సహాయ సహకారాలు కావాలని కోరారు .ఈ సందర్భంగా కదిరి బాబురావు గారు అంబేద్కర్ విగ్రహానికి 1,01,116 రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు కి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కోటపాటి శేషయ్య, గోన ప్రతాప్,యం.యర్రయ్య,కత్తి తిరుపాలు,కె.దశరధ,ఆర్. కోటయ్య,షేక్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చవ గ్రామంలో ఘనంగా నేతల విగ్రహాల ఆవిష్కరణ

### మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్ మార్చి 29:**

జరుగుమల్లి మండలం పచ్చవ గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీమంత్రి, స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్, స్వర్గీయ తాటికొండ రాంబొట్లు నాయుడు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కలిసి విగ్రహాలను ఆవిష్కరించారు. ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు బంధువైన రాంబొట్లు నాయుడు, చిన్న వయసులోనే చనిపోవడం బాధాకరమని, సర్పంచిగా, మండల పార్టీ అధ్యక్షుడిగా ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా, పార్టీ కోసం విధేయుడిగా పనిచేసే, ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. రాంబొట్లు నాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని చెప్పారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతలందరూ భారీ కేక్ కట్ చేశారు.



## బడుగు బలహీన వర్గాల గొంతుక తెలుగుదేశం

### టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 29**

రాష్ట్రంలో వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం 1982లో అన్న నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల గొంతుక అని టీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. ఆదివారం టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆయన ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు.పట్టణంలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గజమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మసీదు వద్ద తెలుగుదేశం పార్టీ జెండా ను ఆవిష్కరించి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రాంగణంలో పార్టీ జెండాను ఎరిక్షన్ బాబు ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సినీ రంగంలో శ్రీ రాముడిగా, శ్రీ క్రిష్ణుడిగా, అనేక విభిన్న పాత్రలతో ప్రజల మనసు దోచుకున్న ఎన్టీఆర్, రాష్ట్రంలోని పరిస్థితులు చూసి రాజకీయాలలోకి వచ్చారని అన్నారు. చరిత్రలో మరువని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహిళలకు రిజర్వేషన్, మండల వ్యవస్థ ఏర్పాటు, రెండు రూపాయలకిలో బియ్యం పథకం,లాంటి ఎన్నో పథకాలకు అమలు చేసారన్నారు. శ్రామికుల చెమట నుండి పుట్టిన తెలుగుదేశం పార్టీ 44ఏళ్ళు దాటిన, పేదప్రజల, కోసం నేటికీ పాటు పడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం రాష్ట్ర అభివృద్ధి కోసం, శ్రమిస్తున్నారని, ఆయనకు మనమందరం అండగా ఉందామని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి ముఖ్యమంత్రి లైవ్ కార్యక్రమాన్ని లెడ్ తెరపై ఆయన సందేశాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను రక్షణకై ఏఐటీయూసీ కీలకపాత్ర పోషిస్తుంది

### -ఘనంగా ఏఐటీయూసీ 10 వ నియోజక వర్గ మహాసభ - కే.వీరారెడ్డి




**కందుకూరు పెన్ పవర్ మార్చి 29**

కార్మికుల, కర్షకుల హక్కుల రక్షణకై ఏఐటీయూసీ కీలకపాత్ర పోషిస్తుంది అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్రా వీరారెడ్డి అన్నారు. పట్టణంలోని కోరారెడ్డి భవన్ లో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కె. మురళి అధ్యక్షతన ఏఐటీయూసీ నియోజక వర్గ 10 వ మహాసభ జరిగింది. ఈ మహా సభకు ముఖ్య అతిథు లుగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్రా వీరారెడ్డి మాట్లా డుతూ ఏఐటీయూసీ బలోపేతానికి ఏఐటీ యూసీ అనుబంధ సంఘాలు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుందని, అందులో కొన్ని విజయం సాధించిందని దాని వలన కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోందని ఆయన అన్నారు. పని దినాలను 8 గంటలు చేసిన ఘనత ఏఐటీయూసీ పోరాట ఫలితమేనని దానిని కాలరాస్తూ 12 గంటల పని దినాలుగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. దానిని తిప్పి కొట్టే విధంగా కార్మికులు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 12న ఒంగోలులో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి వై ఆనంద్ మోహన్, నాయకులు నత్త రామారావు, కాకుమాని రవణమ్మ, నీలి శెట్టి నరసయ్య, జమ్మలమడుగు రవి, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, గడ్డం నాగరాజు, పులి నాగేశ్వరరావు, కంకణాల చిన్న బ్రహ్మయ్య, బిట్రా శీను, కత్తి విజయ్, ఆలూరి రమేష్, శీలం వెంకటలక్ష్మి, కే రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్‌లో మన్ కీ బాత్ వీక్షణ

### విద్యార్థులకు స్ఫూర్తి నింపిన ప్రధాని మోదీ సందేశాలు







**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 29**

కనిగిరి పట్టణంలోని పిఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్ లో ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. కనిగిరి అర్బన్ మండల అధ్యక్షులు వంటిపెంట నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి మండల రూరల్ అధ్యక్షులు గుమ్మా సుబ్బారావు, రాష్ట్ర బిజెపి సోషల్ మీడియా కో-కన్వీనర్ గుండపనేని అభిలాష్, బిజెపి జిల్లా కార్యదర్శి వద్దిపాటి వెంకటేష్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మల్లెల గోమ్స్, ఉపాధ్యక్షులు బొగ్గవరపు నవీన్, సీనియర్ నేత ముక్కు వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని, ఆయన సందేశాలు విద్యార్థుల్లో దేశసేవ, క్రమశిక్షణ, బాధ్యతాభావం వంటి విలువలను పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు మన్ కీ బాత్ ఎంతో ఆసక్తితో వీక్షిస్తూ, దేశ అభివృద్ధిలో తమ పాత్రను అర్థం చేసుకునే విలువైన అవకాశాన్ని పొందారని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు, దేశాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి విద్యార్థులలోనే ఉందని ప్రధానమంత్రి సందేశం మరోసారి స్పష్టమైందని అభినందించారు. మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రధాని సందేశాలు ఎంతో ఆకట్టుకున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఈఓ గిరిరాజు నరసింహబాబు

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 29**

జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తి శ్రద్ధల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు స్వామివారి ప్రీతికరమైన రోజు కావడంతో ఉదయం నుంచే భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు స్వయంగా పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సేవలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



### ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో

## మిన్నంటిన టీడీపీ ఆవిర్భావ వేడుకలు

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 29**

తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గిద్దలూరు పట్టణంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు. తెలుగువారి ఖ్యాతిని దేశ నలుమూలల చాటిచెప్పిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, యువ నాయకుడు నారా లోకేష్ చొరవతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని, అభివృద్ధి, సంక్షేమం , ఉపాధి కల్పనే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో ప్రతి చోటా తెలుగుదేశం జెండా ఎగిరేలా శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు అభిమానులు పాల్గొని జై తెలుగుదేశం.. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినదించారు.



# పొదిలిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, మార్చి 29**

పొదిలిలో ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఎన్టీ రామారావు జై అంటూ చేసిన నినాదాలు ఆ ప్రాంతంలో మార్మోగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ చేసిన సేవలతో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి గురించి వివరించారు. అలాగే ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కాటూరి వెంకటనారాయణ బాబు. స్థానిక న్యాయవాదులు షేక్ షబ్బీర్, ఎస్. ఎం. భాష, పొదిలి ఏఎంసీ డైరెక్టర్ రోళ్ళా శ్రీను, జిల్లా తెలుగుదేశం మైనారిటీ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, ఎస్. యాసిన్, వీరిశెట్టి సురేష్, షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

# మై టిడిపిలో మొదటి స్థానం సాధించిన అట్లూరి


## అభినందించిన ఎమ్మెల్యే ఉగ్ర



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 29**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం కనిగిరి టిడిపి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు కనిగిరి శాసనసభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నేతలు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మై టిడిపి యాప్ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు కనిగిరి నియోజకవర్గం స్థాయిలో మొదటి స్థానం, రాష్ట్రవ్యాప్తంగా 16వ స్థానంలో గుర్తింపు తెచ్చుకున్న సందర్భముగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాదినేనిపల్లిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొమరోలు పెన్ పవర్ మార్చి 29**


కొమరోలు మండలం బాధినేనిపల్లి పంచాయతీలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు బాదినేని పల్లె పంచాయతీ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు .ఆ సందర్భంగా ఎల్లారెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల హర్షధ్వనాల మధ్య తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆ సందర్భంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి చేసిన కృషిని వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేస్తున్న కృషి ని వివరించారు. ఆ కార్యక్రమంలో బాదినేని పల్లె పంచాయతీ తో పాటు పరిసర గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 29**

క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ధారుద్యానికి ఎంతో దోహద పడుతాయని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు.శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా 23వ ఆర్ సి సి క్రికెట్ పోటీలను శనివారం రాత్రి తిలకించి విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు.పోటీలలో ప్రధమ బహుమతి 75,116/- రూపాయలు కదిరి ప్రకాశ్ రావు ఽబ్రదర్స్ ,ద్వితీయ బహుమతి 45,116/- రూపాయలు మునగల నారాయణ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,తృతీయ బహుమతి 25,116 రూపాయలు కదిరి రత్నం కుమారుడు శివ,చతుర్ధ బహుమతి 15,116 రావూరి నారయ్య కుమారులు సమకూర్చారు.ఈ పోటీలలో ప్రధమ బహుమతిని సియస్ పురం గ్రామానికి చెందిన బి ఎస్ ఆర్ 11,ద్వితీయ బహుమతిని శీలంవారిపల్లి గ్రామానికి చెందిన మాన్విక్ లెవెన్స్ ,తృతీయ బహుమతి సి ఎస్ పురం గ్రామానికి చెందిన రైజింగ్ స్టార్స్,చతుర్ధ బహుమతి పెద్ది లెవెన్స్, దొనకొండ టీమ్ లు గెలుచుకున్నారు.ఈ సంధర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆర్ సి సి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీరామనవమి పండుగకు క్రికెట్ పోటీలు నిర్వహించడం వల్ల యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఎంతో



దోహదం చేస్తాయన్నారు.క్రికెట్ పోటీలు యువకుల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఎంతో చక్కగా క్రికెట్ పోటీలు నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశ్ రావు, కదిరి పార్ధసారథి, రక్షిత ఫార్మసి కంపెనీ అధినేత చందన రామేశ్వర రావు సర్పంచ్ షేక్ బుజ్జి,మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి, ఇరగని చలపతిరావు ,మూరం కాశిరెడ్డి,టి



బాబురావు,గోను చంద్రశేఖర్ రెడ్డి,కదిరి శివ,శీలం మాధవరెడ్డి ,మునగల వెంకటేశ్వరరెడ్డి,షేక్ నాయబ్ రసూల్,షేక్ ఖాజావలి,గోపి, మునగల సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సెంట్రింగ్ చాంద్ భాష ,నాయరసూల్ టీచర్ రిటైర్డ్, యం.ఎస్. రాయుడు ,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారము ర్యాలీ



**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 29**

మండల వ్యాప్తంగా క్రైస్తవులు మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు.పట్టణ, గ్రామాల్లోని వీధుల్లో ఈత మట్టలతో ఊరేగింపు నిర్వహించారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పుల్లల చెరువు మండల కేంద్రంలో క్రైస్తవ భక్తి భావాలు ఉట్టిపడేలా తెలుగు బాప్టిస్ సంఘం సందేశ్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనా ర్యాలీ ఆదివారం ఆకట్టుకుంది. గుడ్ ఫ్రైడే సందర్భంగా ముందస్తుగా నిర్వహించే మట్టల ఆదివారము ఆచారంలో భాగంగా చిన్నారులు వీధి వీధి తిరుగుతూ హోసన్నా జయం...హోసన్నా జయం...రాజుల రాజుకే జయం.. క్రీస్తు రాజుకే జయం అంటూ నినాదాలు చేస్తూ భక్తి శ్రద్ధలతో జయధ్వానాలు చేశారు.చిన్నారుల ఉత్సాహం, వారి స్వచ్ఛమైన భక్తి భావాలు చూసిన స్థానికులు కూడా కాసేపు ఆగి ఆశీర్వాదాలు అందించారు.చేతుల్లో ఆకుల కొమ్మలు, క్రైస్తవ చిహ్నాలతో అలంకరించిన విద్యార్థులు శాంతి, ప్రేమ, సహనానికి ప్రతీకగా నిలిచారు.గ్రామంలోని ప్రధాన వీధులన్నింటిలో ర్యాలీ కొనసాగుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ సందర్భంగా సందేశ్ స్కూల్ టీచర్ బడిపాటి యేసురత్నం మాట్లాడుతూ గుడ్ ఫ్రైడేకు ముందు జరిగే మట్టల ఆదివారము క్రైస్తవ సంప్రదాయంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. యేసు క్రీస్తు యెరూషలేములో ప్రవేశించిన సందర్భంగా ప్రజలు హోసన్నా అంటూ స్వాగతం పలికిన సంఘటనను స్మరించుకునే ఆచారమే ఇదని వివరించారు.చిన్నారుల్లో భక్తి, సేవా భావాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు.గ్రామ ప్రజలు కూడా ఈ ర్యాలీకి సహకరిస్తూ పిల్లలను ప్రోత్సహించడం విశేషంగా నిలిచింది. మొత్తంగా పుల్లల చెరువు మండలంలో ఆదివారం ఆధ్యాత్మిక ఉత్సాహం నిండిన వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వ్యవస్థలు లింగంగుంట్ల మరియదాస్, దొరడ్ల యోగయ్య, లింగంగుంట్ల నిరీక్షణ్, ఆరేవుల రాజశేఖర్ ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

# తాటిచెర్ల మోటులో అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టిడిపి జెండాను ఆవిష్కరించి భారీ కేకును కట్ చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ దంపతులు.**

**కొమరోలు పెన్ పవర్ మార్చి 29**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలం తాటిచెర్ల మోటులో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి .ఆ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనీని వెంకటేశ్వర్లు యాదవ్, ఆయన సతీమణి బోనిని రమణమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి తాటిచెర్ల పంచాయతీ తో పాటు పరిసర గ్రామాల పంచాయతీల నుంచి నేతలు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. కార్యకర్తలు అభిమానుల హర్షధ్వనాల మధ్య బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, ఆయన సతీమణి రమణమ్మ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు .అనంతరం ఏర్పాటు చేసిన 44 కిలోల భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆ సందర్భంగా దేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఆ సందర్భంగా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ ,1982 సంవత్సరంలో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి అతి తక్కువ కాలంలోనే ప్రజల అభిమానాన్ని పొంది ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఎన్టీ రామారావు ప్రజల సంక్షేమం కోసం రెండు రూపాయల కిలో బియ్యం పథకం, పేదలకు పక్కా గృహాల పథకం, జనత వస్త్రాల పథకం ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేయించుకున్నారన్నారు.



దీనితో నేటికీ ప్రజలు ఎన్టీ రామారావును తమ ఆరాధ్య దైవంగా పూజిస్తున్నారని పేర్కొన్నారు .నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్టీ రామారావు ఆశయాల సాధనకు కృషి చేస్తూ,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నదని పేర్కొన్నారు .గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నాయకత్వంలో గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి ,సంక్షేమ పథకాల అమల్లో అగ్రగామిగా నిలచి మంచి పేరు ప్రఖ్యాతలు సాధిస్తున్నదని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో పలు గ్రామాలను తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టీడీపీ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక..



**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 29**

పుల్లల చెరువు ఎన్టీఆర్ సెంటర్ లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలుమండల కన్వీనర్ పోట్ల గోవింద్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పోట్ల గోవింద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని స్పష్టం చేశారు. పార్టీ స్థాపన వెనుక ఉన్న మహత్తర లక్ష్యాలను గుర్తు చేస్తూ, నందమూరి తారక రామారావు తెలుగు గర్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనే సంకల్పంతో ఈ పార్టీని ఆవిర్భవింపజేశారని అన్నారు.నేడు పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకోవడం ప్రతి కార్యకర్తకు గర్వకారణమని అన్నారు.తెలుగుదేశం పార్టీ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, సామాన్య ప్రజల సంక్షేమం కోసం, వారి ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఎన్నో విప్లవాత్మక పథకాలను అమలు చేసిందని కొనియాడారు.గ్రామీణాభివృద్ధి నుంచి పట్టణాభివృద్ధి వరకు అన్ని రంగాల్లో పార్టీ తన ముద్ర వేసిందని తెలిపారు.కష్టకాలాల్లోనూ, విజయాల సందర్భాల్లోనూ పసుపు జెండాను గుండెల్లో పెట్టుకుని కాపాడుతున్న ప్రతి కార్యకర్తను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పార్టీ కోసం కృషి చేస్తున్నాడు. వారి త్యాగం, అంకితభావమే పార్టీ బలానికి మూలం అని అన్నారు.ఇక ముందు కూడా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య, టిడిపి సీనియర్ నాయకులు గజ్వల్లీ భాస్కరరావు, మండల ఉపాధ్యక్షులు కాయకోకుల ఇదమ్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి బాదరయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసనపల్లి బక్కయ్య, నాయకులు, కార్యకర్తలు,అబిమానులు పాల్గొన్నారు.

# టిడిపి నేత పునుగుపాటి రవికుమార్ కు సన్మానం



**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 29**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల టిడిపి సీనియర్ నాయకులు, పెద్దగోగులపల్లి టిడిపి అధ్యక్షులు పునుగుపాటి రవికుమార్ ను కనిగిరి శాసనసభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేకంగా పాల్గొని రవికుమారు శాలువా వేసి అభినందనలు తెలియజేశారు.పార్టీకి ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో సేవలందిస్తున్న రవికుమార్ సేవలను గుర్తిస్తూ ఎమ్మెల్యే ఆయనను ప్రశంసించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పనిచేసే పార్టీ. స్వర్గీయ ఎన్టీఆర్ చూపించిన దారిలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సు సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్ మార్చి 29:**

కందుకూరు ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాలకు కొత్తగా నడపబోతున్న 5 బస్సు సర్వీసులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. కందుకూరు నుండి గుంటూరుకు టుస్టార్ సర్వీసులు 3, కందుకూరు నుంచి గుడ్లూరు, భీమవరం ఉలవపాడు మీదుగా హైదరాబాద్ బి హెచ్ఇఎల్ వరకు ఒకటి, కందుకూరు నుండి విశాఖపట్నంకు మరొక సర్వీసును ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు ప్రాంత ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా కొత్త బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు చెప్పారు. అలాగే కందుకూరు డిపో పరిధిలో... కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు తీసుకువచ్చేలా సంబంధిత మంత్రితో మాట్లాడతానని తెలిపారు. పలు గ్రామాలకు నడుస్తున్న బస్సు సర్వీసులు, కొత్తగా నడపాల్సిన సర్వీసులపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో డిఎం ఆర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, ముచ్చు లక్ష్మీరాజ్యం, పార్వతి, చుండూరి శ్రీనివాసులు, మేడా మల్లికార్జున, గుమ్మా శివ, మచ్చా మనోహర్, అత్తింటి శివకృష్ణ, నల్లూరి సూర్యనారాయణ, భవనాసి వెంకటేశ్వర్లు, చుంచు వేణు శ్రావణ్, శివరామకృష్ణ, దారం విజయ్, యూనియన్ నాయకులు నల్లూరి సుబ్బారావు, శివకృష్ణ, డివై కొండలు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# కొమరోలులో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించిన ముత్తుముల సంజీవరెడ్డి.





**కొమరోలు పెన్ పవర్ మార్చి 29**

కొమరోలు లోని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి నివాస ప్రాంగణంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను సంజీవరెడ్డి కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ఆవిష్కరించారు .అనంతరం కార్యకర్తలు ఏర్పాటుచేసిన 44 కిలోల భారీ కేకును సంజీవరెడ్డి తో పాటు పలువురు టిడిపి నేతలు కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు.ఆ సందర్భంగా కార్యకర్తలు జై తెలుగుదేశం పార్టీ, జై జై ఎన్టీఆర్ ,జై చంద్రబాబు నాయుడు ,జై లోకేష్ జై ముత్తుముల అశోక్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సంజీవరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ అమలు జరుగుతున్నాయని ,దీనితో ప్రజలు ఎన్టీ రామారావును తమ గుండెల్లో దాచుకొని ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు. 1982లో ఎన్టీ రామారావు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి ,అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టారని అన్నారు.ఎన్టీ రామారావు ఆనాటి పరిస్థితుల ఆధారంగా రెండు రూపాయలకు కిలో బియ్యం ,ప్రతి పేదవాడికి సొంత ఇల్లు, జనతా వస్త్రాలు తదితర పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేయించుకున్నారని పేర్కొన్నారు. ఎన్టీ రామారావు ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా ,అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదర్శ ప్రభుత్వంగా పేరు ప్రఖ్యాతలు సాధిస్తున్నారని పేర్కొన్నారు . గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు వీరం రెడ్డి శంకర్ రెడ్డి ,పులకుర్తి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి. అంబారపు దామోదర్ రెడ్డి , పి గోపాలకృష్ణ ,కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, బిన్నీ భాష, కరీముల్లా, నాయబ్ రసూల్ ,ముత్తుముల ఎల్లారెడ్డి ,సారే ఎల్లాలు నాయుడు, మాదాల పుల్లయ్య, తోపాటు పలు గ్రామాల నుంచి తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండగే టిడిపి ఆవిర్భావ దినోత్సవం





**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 29**

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం టిడిపి జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు.సాంబశివరావు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా జరుపుకొని పసుపు పండగే టిడిపి ఆవిర్భావ దినోత్సవం అని తెలిపారు. ఎన్టీఆర్ పాలనలో రూ 2 కె కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇల్లు, మహిళలకు ఆస్తి హక్కు, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయటం వంటి విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. పేదలకు కూడు గూడు గుడ్డ మహిళలకు ఆస్తిలో సమాన వాటా స్థానిక సంస్థలలో బీ సీ లకు రిజర్వేషన్ లు ఇచ్చిన ఘనత టీడీపీ దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండవ ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, నాయకులు, పల్లపోతు ప్రసాద్, గుమ్మళ్ళ వెంకట్రావు, తానికొండ మహేంద్ర బాబు, ఎర్ర నరేంద్ర, డీలర్ అసోసియేషన్ మధుబాబు, మండవ మురళీమోహన్,ఉన్నం శీనయ్య మన్నెం రమణయ్య వెలగపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు వైద్య పరీక్షలకు 20 మంది హాజరు



**విజయనగరం టౌన్, పెన్ పవర్ మార్చ్ 29:** జర్నలిస్టులకు వైద్య ఆరోగ్య పరీక్షలు రెండో రోజు కూడా కొనసాగాయి. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో ఆదివారం జరిగిన వైద్య పరీక్షలకు మొత్తం 20 మంది హాజరయి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వీరికి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బి. రాజేష్ పల్లంరాజు ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పి.గోవిందరాజులు, తిరుమల మెడికవర్ ఎండీ డాక్టర్ తిరుమల ప్రసాద్, మెడికవర్ సెంటర్ హెడ్ పవన్ కుమార్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

# సుంకిరెడ్డిపాలెంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం



**పొన్నలూరు, పెన్ పవర్ మార్చి 29**

మండలంలోని సుంకిరెడ్డిపాలెం, కే అగ్రహారం గ్రామాలలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి జెండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ పాలనలో రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిహక్కు, కరణాలు, మునసబు, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం వంటి సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభించింది టీడీపీయే. ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతా టీడీపీ సొంతం. మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేకంగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనా ఈ పార్టీదే. 1985లో ఆ కార్పొరేషన్‌ను స్థాపించారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుకూటి, నూకతోటి కొండలరావు, సీనియర్ నాయకులు పిల్లి వెంకటనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి గ్రామంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బూత్ కన్వీనర్ గా సుర్ల నాగ సత్యనారాయణ....



**నాతవరం పెన్ పవర్ (మార్చి 29):** మండల కేంద్రమైన నాతవరం గ్రామ పంచాయతీకి చెందిన సుర్ల నాగ సత్యనారాయణ జరిగిన గత అసెంబ్లీ ఎన్నికలలో బూత్ కన్వీనర్ గా 83వ బూత్ లో ఎక్కువ ఓట్లు మెజార్టీ రావడానికి కృషి చేసినందుకు, అలాగే పార్టీ సభ్యత్వాలు పంచాయతీలో ఎక్కువ చేసినందుకు గాను పార్టీ గుర్తించి ఆదివారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, యువనేత రాజేష్,తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ , మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో చింతకాయల విజయ్ చేతుల మీదుగా ఉత్తమ బూత్ కన్వీనర్ గా శాలువ కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సుర్ల సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, యువనేత చింతకాయల రాజేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ పార్టీ శ్రేయస్సు కోసమే నిరంతరము పనిచెసి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు.

# నేడు స్వర్ణ గ్రామ సచివాలయమును ప్రారంభించనున్న ఎమ్మెల్యే

## విజయవంతం చేయాలి టిడిపి నాయకులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 29**

కనిగిరి శాసనసభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా అంబవరం మరియు అంబవరం కొత్తపల్లి పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన స్వర్ణ గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం సోమవారం నిర్వహించనున్నట్లు గ్రామ టిడిపి అధ్యక్షులు ముద్దులూరి వెంకటరాజు, గుంటిమడుగు వెంకట రామరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వర్ణ గ్రామ సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు మండల టిడిపి సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జీలు, టిడిపి కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# నేడు పిజిఆర్ఎస్ రద్దు

✷ జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చ్ 29:** జిల్లాలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమము రేపు 30వ తేదీన రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ప్రకటించారు. అదే రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జ్ మరియు హోమ్ మినిష్టర్ శ్రీమతి వంగలపూడి అనిత అధ్యక్షతన నిర్వహించబడే బడ్జెట్ అవుట్‌రీచ్ 2026-2027 సమీక్ష , డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ (డి.ఆర్.సి) సమావేశం, పీ4 కార్యక్రమం జరుగనున్నందున, మరియు జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జె. హుస్సేన్ పర్యటనల నేపథ్యంలో పీజీఆర్ఎస్‌ను రద్దు చేసినట్లు కలెక్టర్ వివరించారు.

ఈ నేపథ్యంలో ఫిర్యాదు దారులు వ్యయ ప్రయాసలు పడి రేపటి పీజీఆర్ఎస్‌కు హాజరు కావద్దని కలెక్టర్ గారు విజ్ఞప్తి చేశారు. అయితే, తదుపరి వారం నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు.

# కోవిలంపాడు లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జండా ఆవిష్కరించిన అమడసాని బాలకేశవరెడ్డి






**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 29**

మండలంలోని పలు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారంఉత్సాహభరితంగా జరిగాయి. కనిగిరి శాసనసభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు బొబ్బూరి రమేష్ మార్గదర్శకత్వంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ స్థాపన దినోత్సవాన్ని నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలకేశవరెడ్డి మాట్లాడుతూ 1982 మార్చి 19న నందమూరి తారక రామారావు ప్రజల కోసం ప్రజలలోనుంచే పుట్టిన రాజకీయ శక్తి గా తెలుగుదేశం పార్టీని స్థాపించారని, రాజకీయ ప్రజాస్వామ్య చరిత్రలో మలుపుతిప్పిన సంఘటనగా నిలిచిపోయిందని గుర్తుచేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కోట్లాది ప్రజలను ఆకర్షించాయని పేర్కొన్నారు.ఎన్టీఆర్ చూపిన దారిలోనే నేడు ముఖ్యమంత్రి గా పరిపాలనా ప్రతిభను చాటిన నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. గ్రామీణాభివృద్ధి నుంచి ఐటీ విప్లవం వరకు చంద్రబాబు చేసిన సేవలు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల భవిష్యత్తుకే పునాది వేసినవని కొనియాడారు.ఆనాడు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని అక్రమంగా బర్తరఫ్ చేసినపుడు ప్రజలు రోడ్లెక్కి తిరుగుబాటు చేసిన సంఘటనలను గుర్తు చేశారు టిడిపి ప్రభుత్వం ఉన్న ప్రతిసారి ప్రజల జీవితాలు మెరుగుపడ్డాయని, సంక్షేమం అభివృద్ధి పారదర్శకత అనే మూడు స్తంభాలతో టిడిపి పాలన నడుస్తుందన్నారు తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిందని అన్నారు ఆనాటి ఎన్టీఆర్ స్థాపించిన టిడిపి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, షేక్ హజరత్, ఖాజావలి, నాయుడు తిరుపతయ్య, పోలవరపు గురవయ్య, చావా రామయ్య, రావుల సూరి, చందలూరి బాల కాశయ్య, కాలువ నరసయ్య, గొల్లపల్లి నవీన్, పరుచూరి మోసే, ఇమ్మానియేల్, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాల దిశగా టిడిపి పయనం మండల కేంద్రంలో వేడుకలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల టిడిపి అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు,టిడిపి ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన గిరిజన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.అలాగే పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయ సాధన కోసం కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, మాజీ జెడ్పిటిసి గంట నలిని కృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు కంకిపట్టి నారాయణమ్మ, పసుపులేటి రామకృష్ణ, కొర్ర బలరాం, సీనియర్ నాయకులు వండలం బాలయ్య, ముక్కలు మహేష్, నడేల వెంకటలక్ష్మి, జుర్ర గంగరాజు, కొర్ర రాంబాబు, టీఎన్ఎస్ఎఫ్ నాయకురాలు ముక్కలి కళ్యాణి, యూనిట్ ఇంచార్జ్‌లు గుంట బుజ్జి బాబు, మురళీ భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, సంప్రదాయ పెళ్ళికొడుకు పసుపు దంచుతున్న మహిళాలు





**పాడేరు , పెన్ పవర్ , మార్చి 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ నివాసంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సంప్రదాయ పసుపు దంచే కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా కిడారి బంధు మిత్రులు మహిళా అధిక సంఖ్యలో పాల్గొని పెళ్లికుమారుణ్ణిగా చేయడం జరిగింది కుటుంబ సభ్యులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని అంగరంగ వైభవంగా పసుపు దంచే కార్యక్రమం జరిగింది కిడారి కుటుంబంలో పెళ్లికళ రావడంతో సంతోషం వ్యక్తం చేసారు ఈ సందర్భంగా పెళ్లి మే 13వ తారీకు 2026న పాడేరు కేంద్రంలో పెళ్లి జరుగుతుంది కావున అందరు పాల్గొని ఆశీర్వాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, సర్పంచులు బాకూరు వెంకటరమణ, రాజు పాండురంగా స్వామి, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,అండీభ సర్పంచ్ సత్యనారాయణ,, రవి కుమార్, మట్టం సర్పంచ్ శాంతి కుమారి, ముంచంగిపుట్టు మండల అధ్యక్షురాలు ,బుక్క రాజేంద్ర, హలో సీతారామరాజు జిల్లా విలేకరుల సేవా సంఘాల ప్రతినిధులు , టి .సునీల్ కుమార్ , టి .మహేశ్వరరావు తదితరులు కుటుంబ సభ్యులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 29 :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పొందూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని కనిమెట్ట గ్రామంలో బస్టాండ్ వద్ద పార్టీ జెండాను ఆమదాలవలస ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పియూసి చైర్మన్ కూన రవికుమార్ సతీమణి ప్రమీల ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో కనిమెట్ట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయుకులు మాజీ సర్పంచ్ అన్నెపు శ్రీనివాసరావు, మాజీ నీటిపారుదల మెంబర్ కూన కృష్ణమూర్తిలతో పాటు టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.?

# 11 వ వార్డులో టీడీపీ 44 వ ఆవిర్భావ దినోత్సవం





**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 29:** తూర్పు నియోజకవర్గం 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు.ఇంచార్జ్ అచ్యుతరావు. టిడిపి నాయకులుకాకి గంగరాజు. ఆధ్వర్యంలోస్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన "తెలుగుదేశం పార్టీ" 44వ ఆవిర్భావ వేడుకలు పాత ఆరిలోవ శ్రీ దుర్గాలమ్మ గుడి వద్ద నందమూరి తారక రామారావు విగ్రహంనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి పతాక ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేశారు, బాలాజీ నగర్,రవీంద్ర నగర్ శ్రీహరి నగర్,కైలాస్ నగర్, టి ఐ సి పాయింట్ పతాక ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగ వార్డ్ అధ్యక్షులు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ స్థాపించి అతి తక్కువ కాలంలో పార్టీ అధికారంలోకివచ్చి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేద ప్రజల గుండెల్లో ఆశాజ్యోతి గా ఎన్టీఆర్ నిలిచారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణంరాజు, మూది అప్పారావు, కలిసా, రేఖాజ్యోతి,నాయుడు, సత్యనారాయణ, సూర్యనారాయణ, ఆదినారాయణ రాజు.శ్రీను, కుమార్, ప్రకాష్ నాయుడు, మహిళలు రావాడ జయ, మజ్జి లక్ష్మి, చందక లలిత, కోడూరి జ్యోతిర్మయి, సీత,బేగం,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# చుక్క వలసలో ఘనంగా తెలుగుదేశం 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



**చీపురుపల్లి నియోజకవర్గం పెన్ పవర్ మార్చి 29.** చీపురుపల్లి నియోజకవర్గం చుక్క వలసలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శనపతి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు శనపతి సత్యన్నారాయణ మాట్లాడుతూ మన చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రివర్యులు శ్రీ కిమిడి కళా వెంకటరావు మరియు తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు వారి యొక్క ఆదేశాల మేరకు చీపురుపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామాన తెలుగుదేశం జెండా ఎగరాలనే ఆకాంక్ష మేరకు ఈ కార్యక్రమం చేపట్టబడిందని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం అంటే మన తెలుగు తమ్ముళ్లకే కాక తెలుగు రాష్ట్రానికే గొప్ప పండగని ఆయన అన్నారు. ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన పార్టీతెలుగు ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం మనకు ఎంతో గర్వకారణం శనపతి సత్యన్నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో చుక్క వలస తెలుగుదేశం నాయకులు శనపతి శ్రీనివాస్, శనపతి రమణ , శనపతి సురేష్, శనపతి జగన్నాథం ఎస్ఎంసి చైర్మన్, శనపతి రమేష్, శనపతి మోహన్, శనపతి సాయి , సీతశీనాయుడు,జమ్ము శివ పాల్గొన్నారు.

# జీకే వీధిలో ఘనంగా మట్టల ఆదివారం నిర్వహణ






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 29:**జీకే వీధి మండలంలో క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక నేతన్య క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో పాస్టర్ జాన్ మార్క్ నేతృత్వంలో కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా చిన్నారులు మట్టలు పట్టుకొని ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, గీతాలు ఆలపిస్తూ భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు.మట్టలతో చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్ శారద సహా విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పేద ప్రజల కోసమే ఆవిర్భవించింది.



**హుకుంపేట పెన్ పవర్ మార్చి 29 :**తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో హుకుంపేట మండలం క్లస్టర్ ఇంఛార్జ్ జన్ని మత్స్య రాజు అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం బొడ్డపుట్టు పంచాయతీ దబ్బ గరువు గ్రామం లో 44 వ తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకల ఘనంగా నిర్వహించారు .తెలుగు దేశం పార్టీ స్థాపించిన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు తొలుత ఘన నివాళి అర్పించారు, అనంతరం తెలుగు దేశం పార్టీలో ఆయన చేసిన సేవలకు,పనులకు గుర్తుగా వినయవిధేయత క్రమశిక్షణ కలిగిన పార్టీని స్థాపించి పేదప్రజల గుండే లలో స్థిర స్థాయిగా నిలిచిపోయారు. అని ఆయన అన్నారు ఆయన సేవ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద మరియు తనయుడు శ్రీ నారా లోకేష్ మీద ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. హుకుంపేట మండలం క్లస్టర్ ఇంఛార్జ్ మరియు ఉత్తమ కార్యకర్త జన్ని మత్స్య రాజు దొర అన్నారు అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పార్టీకి కంచుకోటగా పిలవబడే హుకుంపేట మండలం బొడ్డాపుట్టు పంచాయతీకి తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మన ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సర్పంచ్ పాడి అచ్చులమ్మ. టీడీపీ మాజీ ఎంపీటీసీ పాడి బాల్లన్న , వైస్ సర్పంచ్,సురడ,బోడన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్ర.చిట్టిబాబు,భూత్ ఇంఛార్జ్ వి, సాయికిరణ్, బి. పండు, వార్డు మెంబర్లు, చిట్టిబాబు, సాయి కిరణ్, నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, స్వామి.బొంజుబాబు, బాలు, పాల్గొన్నారు.


# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి. జిల్లా వైసీపీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి.



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 29 ..** ఈనెల 30న చీపురుపల్లి మండలం, కర్లాం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు కోరారు. కర్లాం గ్రామంలో రాగోలు జెమ్స్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిభిరం నిర్వహిస్తున్నాం అని వివరించారు.

ఈ వైద్య శిభిరానికి ముఖ్య అతిధిగా డాక్టర్ బొత్స అనూష పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా వైస్సార్ మండల స్థాయి నాయకులు పాల్గొని ఈ వైద్య శిభిరం లో హార్ట్ కి సంబందించిన ఈసీజీ, 2ం ఎకో పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వైద్యశిభిరం లో గుండె సంబంధిత సమస్యలు, కేన్సర్ సమస్యలు,కంటి సంబందించిన సమస్యలు, స్రీల సంబంధిత సమస్యలు,కీళ్ళ సమస్యలు, అన్ని రకాల సాధారణ వ్యాధులకు అనుభవజ్ఞులు అయిన డాక్టర్స్ చే ఉచితంగా తనిఖీలు నిర్వహించి చికిత్సలు అందజేయబడుతుందని అన్నారు అదేవిధంగా మందులు కూడా అందిస్తారు అన్నారు. ఈ వైద్య శిభిరంలో చూపించుకున్న పెషేంట్ లకు వైద్యుల సూచనలు మేరకు ఆపరేషన్ లు జెమ్స్ హాస్పటల్ రాగోలు (శ్రీకాకుళం) వారిచే ఆరోగ్యశ్రీ ద్వారా అర్హులు అయిన వారికి ఉచితంగా ఆపరేషన్ లు చేస్తారని వివరించారు. ఈ సదవకాశాన్ని కర్లాం పంచాయతీ ప్రజలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తప్పకుండా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

# పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది. ఎమ్మెల్యే కళా వెంకట్రావు.



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 29** .పార్టీ కోసం పని చసే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కొరకు కృషి జరిపిన పలువురు కార్యకర్తలను ఆయన ప్రశంసించి సన్మానం చేశారు. మండలంలోని గొల్లల ములగాం గ్రామానికి చెందిన గడే సన్యాస అప్పలనాయుడు సేవలను ప్రశంసిస్తూ సాలవుతో సన్మానించి అభినందించారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కొరకు పని చయాలని సూచించారు . తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు, మాజీ శాసనసభ్యులు గద్దె బాబురావు , కే త్రిమూర్తుల రాజు, మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు, మాజీ డిస్కో చైర్మన్ దన్నాన రామచంద్రుడు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, రౌతు నారాయణరావు , చీపురుపల్లి గరివిడి మెరకముడ్డం గుర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 29:**జీకే వీధి మండలంలో రింతాడ పంచాయితీ పరిధిలోని ఆసరాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మొదట నందమూరి తారక రామారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ సీనియర్ కార్యకర్తలు, మహిళలకు సాలువాలు, చీరలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జీసీసీ చైర్మన్ ఎం.వి.వి.ఎస్. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు,పిఎసిఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు,దేవర పల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, మండల ఉపాధ్యక్షుడు పాడి శ్రీనివాస్‌రావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ మొట్టడం వి.వి.ఎస్.ఎన్. ప్రసాద్, చింతపల్లి మార్కెట్ డైరెక్టర్ మొట్టడం శరభన్నదొర, పార్టీ సీనియర్ నాయకులు మొట్టడం రామకృష్ణ, పాంగి రాజారావు,ముర్ల కోటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు లకే రామారావు తదితరులు పాల్గొన్నారు.అలాగే రింతాడ పంచాయతీకి చెందిన సీనియర్ కార్యకర్తలు కిల్లో సింహాచలం, సాగిన రంగారావు, తగ్గి శ్రీరాములు మరియు మహిళా కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పెద్దజడుమూరులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి29:** గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని పెద్దజడుమూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ టిడిపి కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గిరిజనులు, బడుగు బలహీన వర్గాల అభ్యుదయం కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు, బూత్ ఇంచార్జ్, పేసా గ్రామ కమిటీ కార్యదర్శి సడ్డ బుజ్జి పాడల్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో పెరిగిన నిఘా.. ఇకపై కొత్త రూల్స్!

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజధాని అమరావతిలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో రాజధానిలో నిఘా పెంచాలని ప్రభుత్వం భావించింది. దీంతో సీఆర్డీఏ వ్యాప్తంగా కొత్తగా చెక్ పోస్టులు ప్రారంభించాలని పోలీసుశాఖ నిర్ణయించింది. అదేవిధంగా డ్రోన్ నిఘా, పోలీస్ పెట్రోలింగ్ పెంచేలా పోలీసు అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 23న రాజధాని పరిధిలోని రాయపూడి గ్రామం వద్ద మేఘా ఇంజనీరింగ్ సంస్థ గిడ్డంగిలో పైపులు దహనమైన విషయం తెలిసిందే. దీంతో రాజధానిలో భద్రతను పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.రాజధానిలో భద్రతా చర్యల్లో భాగంగా ఇక నుంచి కొత్తగా చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు. ఇకపై రాజధానిలోకి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అనుమతిస్తామని తెలిపారు. సరైన కారణం ఉంటేనే వాహనాలను అమరావతిలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా రాత్రి వేళల్లో డ్రోన్ నిఘా ఉంటుందని, విద్రోహ చర్యలకు ఆస్కారం లేకుండా పోలీసు నిఘా పెంచుతున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ నెల 23న మేఘా ఇంజనీరింగ్ కు చెందిన పైపులను దహనం చేసిన కేసులో నిందితుడు రామును అరెస్టు చేసిన పోలీసులను ఎస్పీ అభినందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు కేసును స్వల్ప కాలంలోనే ఛేదించారు. దీంతో పోలీసుశాఖ ప్రతిష్ట పెంచారని సిబ్బందిని ఎస్పీ అభినందిస్తూ తుళ్లూరు పోలీసు స్టేషన్ లో వారికి సత్కరించారు. ఈ సందర్భంగా రాజధాని ప్రాంతంలో నిఘా చర్యలు పెంచుతున్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు.ఇప్పటివరకు రాజధానిలో చెక్ పోస్టులు లేవు. కేవలం వీఐపీ మూమెంట్ ఉన్న సమయంలోనే తనిఖీలు చేపట్టేవారు. ఇక నుంచి తనిఖీలు నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం తీసుకుంది. ఈ నెలలో రెండు సార్లు పైపులు తగలపడిపోయాయి. ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన రూ.10 కోట్ల విలువైన పైపులు ఈ నెల 11న కాలిపోగా, 23న మేఘా ఇంజనీరింగ్ సంస్థ పైపులు దహనమయ్యాయి. ఇందులో విద్రోహ చర్య ఉందని ప్రభుత్వం అనుమానించి విచారణకు ఆదేశించింది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మెట్రో నగరంలో ఆ పనికోసం పోస్టర్లు.. నగరం నిండా అవే.. ఓ ఇన్ ఫ్లూయెన్సర్ ఏం చేశాడంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:** సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కోల్‌కత్తా వీడియో చూస్తుంటే ఒక రకమైన దిగ్భ్రాంతి కలగడం సహజం. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్ల పక్కన గోడలపై 'బాడీ మసాజ్' పేరుతో వెలుస్తున్న పోస్టర్లు, వాటి వెనుక జరుగుతున్న చీకటి వ్యాపారాలు పట్టణ నాగరికతలోని మరో క్రూరమైన కోణాన్ని బయటపెడుతున్నాయి. అయితే, ఇలాంటి ఘటనలను కేవలం స్త్రీవాదం లేదా ఆధునిక విలువల తప్పిదాలుగా చూడడం అనేది సమస్యను తప్పుదారి పట్టించడమే అవుతుంది. ఇది కేవలం నైతికతకు సంబంధించిన అంశం మాత్రమే కాదు, చట్ట అమల్లో ఉన్న లోపాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల కలయిక. ఈ షాకింగ్ స్ట్రీట్ రియాలిటీ, దాని వెనుక ఉన్న సామాజిక కోణాన్ని పరిశీలిస్తే..

**కోల్‌కతా వీడియో సంచలనం**

ఇటీవల వెలుగులోకి వచ్చిన ఈ వీడియోలో కోల్‌కతా వీధుల్లోని గోడలపై అంటించిన పోస్టర్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వీడియో తీసిన వ్యక్తి ఆ పోస్టర్లపై ఉన్న నంబర్‌కు ఫోన్ చేసినప్పుడు, అది కేవలం బాడీ మసాజ్ మాత్రమే కాదని, అంతకు మించిన 'అదనపు సేవలు' అందుబాటులో ఉన్నాయని అవతలి వ్యక్తి సూచించడం గమనార్హం. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను బహిరంగంగా పోస్టర్ల ద్వారా ప్రచారం చేయడం చట్టం పట్ల భయం లేకపోవడాన్ని సూచిస్తోంది. ఇది పట్టణ పాలన, పోలీసుల నిఘా వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది.

**స్త్రీవాదం vs చట్టవిరుద్ధ పద్ధతులు**

ఈ తరహా సంఘటనలను చాలా మంది స్త్రీవాదం లేదా ఉదారవాద విలువలతో ముడిపెడుతున్నారు. కానీ ఇది ఎంతవరకు సమంజసం? స్త్రీవాదం అంటే మహిళల హక్కులు, సమానత్వం కోసం పోరాడడం. కానీ వ్యవస్థీకృత వ్యభిచారం లేదా మహిళలను ఒక వస్తువుగా చూసే ఇలాంటి వ్యాపారాలు స్త్రీవాదానికి పూర్తిగా వ్యతిరేకం. ఇలాంటి పోస్టర్లు వెలవడానికి కారణం అమలులో ఉన్న అంతరాలు నిరుద్యోగం, పేదరికం, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనలే ఇలాంటి చీకటి వ్యాపారాలకు ఇంధనంగా మారుతున్నాయి. దీనిని ఒక భావజాలంతో ముడిపెట్టడం వల్ల అసలు సమస్య పక్కదారి పట్టే ప్రమాదం ఉంది.

**భారతదేశంలో చట్టపరమైన చిక్కులు**

మన దేశంలో వ్యభిచారం అనేది ఒక సంక్లిష్టమైన చట్టపరమైన చట్రంలో ఉంది. వ్యక్తిగతంగా ఈ వృత్తిలో ఉండడం చట్టవిరుద్ధం కాకపోయినప్పటికీ, బహిరంగంగా కస్టమర్లను పిలవడం, బ్రోతల్ హౌస్ నిర్వహించడం, వ్యవస్థీకృత నెట్‌వర్క్ నడపడం అనేవి కఠినమైన శిక్షలు పడే నేరాలు. కోల్‌కతా వీధుల్లో కనిపించే పోస్టర్లు ప్రత్యక్షంగా 'పబ్లిక్ సొలిసిటింగ్' కిందికే వస్తాయి. ఇవి చట్టపరమైన పరిమితులను ఉల్లంఘిస్తున్నా, అధికారుల కళ్లు గప్పి ఇవి ఎలా కొనసాగుతున్నాయనేది ప్రశ్నార్థకం.

**నియంత్రణ, జవాబుదారీతనం**

ఇలాంటి ధోరణులను అరికట్టాలంటే కేవలం చర్చలు సరిపోవు, కఠినమైన చర్యలు అవసరం. పట్టణ ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు, పోలీసు పెట్రోలింగ్ పెంచడం ద్వారా ఇలాంటి పోస్టర్లు అంటించే వారిని గుర్తించవచ్చు. ఆ పోస్టర్లపై ఉన్న ఫోన్ నంబర్ల ఆధారంగా సైబర్ క్రైమ్ పోలీసులు ఆ నెట్‌వర్క్‌లను ఛేదించవచ్చు. సామాన్యులు కూడా ఇలాంటి వాటిని ప్రోత్సహించకుండా, బాధ్యతాయుతంగా అధికారులకు సమాచారం అందించాలి. నియంత్రణ, జవాబుదారీతనం పెరిగినప్పుడే వీధులు సురక్షితంగా మారుతాయి.

**పట్టణ పాలనపై ఒత్తిడి**

హైదరాబాద్, కోల్‌కతా లేదా ముంబై వంటి నగరాలు వేగంగా విస్తరిస్తున్న కొద్దీ, అక్కడ పర్యవేక్షణ కష్టమవుతోంది. నగరాలకు వలస వచ్చే యువత లేదా ఒంటరిగా ఉండేవారిని లక్ష్యంగా చేసుకొని ఇలాంటి సేవలు పుట్టుకొస్తున్నాయి. ఉదారవాద విలువలు అంటే స్వేచ్ఛ మాత్రమే కాదు.., బాధ్యత కూడా. బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకరమైన లేదా చట్టవిరుద్ధమైన ప్రచారాలను అడ్డుకోవడం నగర పాలక సంస్థల ప్రాథమిక బాధ్యత. ఇది కేవలం నైతిక సమస్య మాత్రమే కాదు, నగర భద్రతకు సంబంధించిన విషయం. కోల్‌కతా వీధుల్లోని ఆ పోస్టర్లు మన వ్యవస్థలోని లోపాలకు నిలువుటద్దం. దీనిని ఏదో ఒక ఆధునిక భావజాలానికి ఆపాదించి చేతులు దులపుకోవడం కంటే, క్షేత్ర స్థాయిలో చట్టాన్ని ఎలా అమలు చేయాలో ఆలోచించడం ముఖ్యం. అర్థవంతమైన సామాజిక మార్పు అనేది కేవలం విలువల గురించి మాట్లాడటంలో లేదు, అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకునే బలమైన వ్యవస్థను నిర్మించడంలో ఉంది. సమతుల్య అవగాహనతోనే ఇలాంటి సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగలం.

## సిట్టింగులకే 90 శాతం సీట్లు.. స్టాలిన్ 'విజయ' వ్యూహం!

**హైదరాబాద్ పెన్ పవర్:** సిట్టింగులకు టికెట్లు ఇవ్వడాన్ని అధికార పార్టీలు దాదాపు నిరాకరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. వారిపై అవినీతి మరకలు పడ డం కానీ.. లేదా ప్రజలకు అందుబాటులో లేరన్న వాదన కానీ.. ఇలా అనేక కారణాలతో సిట్టింగు ఎమ్మెల్యేలకు టికెట్లు నిరాకరి స్తున్నారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీలైతే మార్పు దిశగా అడుగులు వేస్తున్నాయి. గతంలో ఏపీ సీఎం జగన్.. తన పార్టీకి చెందిన వారిలో సగం మందికి టికెట్లు నిరాకరించారు. తద్వారా.. వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించి.. విజయం దక్కించుకునేందుకు అవకాశం ఉంటుందని భావించారు. కానీ..ఈ వ్యూహం బెడిసి కొట్టింది.పోనీ.. సిట్టింగులకే అవకాశం ఇచ్చిన తెలంగాణలోనూ కేసీఆర్ ఇదే దెబ్బతిన్నారు. సిట్టింగు ఎమ్మెల్యేలను మార్చాలని వచ్చిన అనేక సిఫారసులను అప్పట్లో కేసీఆర్ తోసిపుచ్చారు. అంతేకాదు.. సిట్టింగులకు టికెట్లు ఇవ్వడాన్ని సమర్థించారు. ఇది.. కూడా బెడిసి కొట్టింది. ఇక, ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో తమిళనాడు ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఇక్కడి అధికార డీఎంకే పార్టీ అధినేత, సీఎం స్టాలిన్.. తన పార్టీకి చెందిన వారిలో దాదాపు 90 శాతం మంది సిట్టింగులకు టికెట్లు ఖరారు చేశారు. కేవలం పొత్తులో భాగంగా ఒకటి రెండు సీట్లలో మాత్రమే మార్పులు చేశారు.

**వ్యూహం ఏంటి?**

ఈ విషయంపై స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సిట్టింగు ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వడాన్ని ఆయన సమర్థించుకున్నారు. అంతేకాదు.. వారికి అనుభవం ఉందని.. ఇప్పుడు ఉన్న పోటీనిఎదుర్కొనేందుకు.. తమను తాము నిరూపించుకునేందుకు ఇదే సరైన అవకాశమని వారు భావిస్తున్నారని.. అందుకే సిట్టింగులకు టికెట్లు ఇచ్చేశామన్నారు. అయితే..ఆశావహులకు ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీకి సుమారు 42 కోట్ల రూపాయలు ఇంటర్వ్యూ ఫీజు కింద జమైంది. మరి వారి సంగతి ఏంటంటే.. స్థానికంగా వారికి ప్రాధాన్యం కల్పిస్తామన్నారు.

**చతుర్ముఖ పోటీ..**

ప్రస్తుతం తమిళనాడులో చతుర్ముఖ పోటీ కనిపిస్తోంది. 1) డీఎంకేంకాంగ్రెస్ కూటమి. 2) బీజేపీంఅన్నాడీఎంకే కూటమి. 3) ఎన్‌పీకేంకమ్యూనిస్టులు. 4) టీవీకే(దళపతి విజయ్ పార్టీ) ఒంటరి పోరు. ఇలా.. మూడు నుంచి నాలుగు పార్టీల మధ్య ఈ సారి తమిళనాడులో భారీ పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో సీనియర్లు.. అనుభవం ఉన్నవారు.. ఆల్రెడీ సిట్టింగులకు టికెట్లు ఇవ్వడం ద్వారా ప్రజల ఆమోదం పొందవచ్చని స్టాలిన్ భావిస్తున్నారు. ఇతర పార్టీలలో కొత్తవారికి అవకాశం ఇస్తున్న నేపథ్యంలో తమిళనాట ప్రజలు అనుభవానికి పెద్దపీట వేస్తారని ఆయన అంచనా వేసుకుంటున్నారు. మరి ఆయన వ్యూహం ఏమేరకు విజయం దక్కించుకుంటుందో చూడాలి.

## ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ఎందుకు రావాల్సి వచ్చింది...వెరీ ఇంట్రెస్టింగ్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ ఎన్టీఆర్ విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు. సినీ రంగంలో రారాజు. ఆయన వేసిన పాత్రలు కానీ ఆయన తీసిన సినిమాలు కానీ ఎవర్ గ్రీన్. అన్ని తరాలకు ఆదర్శప్రాయం. ఆయన లాంటి నటుడు మళ్ళీ పుడతాడా అంటే ఎవరూ చెప్పలేరు. కేవలం నటుడిగానే కాదు, దర్శకత్వం, కథ, స్క్రీన్ ప్లే ఇలా అనేక విషయాల్లో ఎన్టీఆర్ అందె వేసిన చేయి. సినీ నిర్మాణంలోనూ ఆయనకు పట్టుంది. నష్టాలు చూడని మంచి నిర్మాతగా పేరుంది. రామారావు సినిమాలు సొంతంగా తీసినా అధిక ఖర్చు హై బడ్జెట్ మోజులకు ఎన్నడూ పోలేదు, ప్రేక్షకుల అభిరుచిని గమనిస్తూనే ప్రయోగాలు చేశారు తన అభిరుంచిని కూడా అందులో రంగరించి చూపించారు.

**న్యూస్ పేపర్ కూడా వద్దు :**

ఇక ఎన్టీఆర్ గురించి ఆ రోజుల్లో ఎరిగిన వారు నటించిన నటులు చెప్పేది ఏంటి అంటే ఆయన మూడు షిఫ్టులు పనిచేసేవారు. ఎంతో బిజీగా ఉండేవారు. సెట్స్ లో ఆయన కనీసం న్యూస్ పేపర్ కూడా చూసేవారు కాదు, రాజకీయాల గురించి ఒక్క మాట మాట్లాడేవారు కాదు, ఆ మాటకు వస్తే అప్పట్లో మద్రాసులో సినీ పరిశ్రమ ఉండేది. హైదరాబాద్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది. అయినా రామారావు పెద్దగా రాజకీయ ప్రముఖులను కలిసిన దాఖలాలు అయితే లేవు. ఇక తన సెట్స్ లో ఎవరైనా రాజకీయాల గురించి మాట్లాడినా ఆయన సినిమా డైలాగుల పేపర్ వల్లె వేయమనేవారు తప్పించి రాజకీయాలు మనకెందుకు బ్రదర్ అని సరిపుచ్చేవారు అని నాటి జ్ఞాపకాలను చెప్పే వారు అంటారు.

**అలా బీజం పడిందా :**

అయితే మద్రాస్ లో ఉండే ఎన్టీఆర్ కి తమిళ సినీ ఆరాధ్య దైవం ఎంజీఆర్ తో మంచి స్నేహం ఉంది. ఎంజీఆర్ డీఎంకేలో కీలక నేతగా ఉంటూనే సినిమాల్లో నటించేవారు. డీఎంకేతో కరుణానిధితో విభేదాల వల్ల ఎంజీఆర్ సొంతంగా అన్నా డీఎంకేను స్థాపించి 1976లో తొలిసారి తమిళనాడులో అధికారం చేపట్టారు. అలా ఆయన ముఖ్యమంత్రి అయన సీఎం అవడంతో రామారావుకు కొంత మేర రాజకీయ వాసనలు తగిలాయని చెప్పవచ్చు. ఇక 1977లో దివిసీమ ఉప్పెన వచ్చింది. ఉమ్మడి క్రిష్ణా జిల్లాలో సంభవించిన ఈ ప్రళయంలో వందలాది మంది మరణించారు, వేలాది మంది నిరాశ్రయులు అయ్యారు. లక్షాలాది మంది మీద తీవ్ర ప్రభావం చూపించింది. దాంతో దివి సీమను పునరుద్ధరించేందుకు తన తోటి సినీ కళాకారులతో ఎన్టీఆర్ కలసి విరాళాలు పోగు చేశారు. ఆంధ్ర నాట ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. అలా రామారావు దివిసీమ పెను విపత్తుని చూసి ద్రవించిపోయారు. బహుశా ఆనాడు ఆయనలో మొలకెత్తిన ఒక భావన ప్రజా సేవ చేయాలని అన్నది వచ్చి ఉండొచ్చు అంటారు.

**దృఢ సంకల్పంతో :**

ఇక 1978 నాటికి కేంద్రంలో ఇందిరా గాంధీ పాలన ముగిసి జనతా ప్రభుత్వం వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆ సమయంలో చాలా మంది మిత్రులు శ్రేయోభిలాషులు ఎన్టీఆర్ ని రాజకీయాల్లోకి రావాలని కోరారని చెబుతారు. అయితే రామారావు దానిని సున్నితంగా తిరస్కరించినట్లుగా చెబుతారు. తాను సినిమాల్లో బిజీగా ఉన్నాను అని ఆయన చెబుతూ తప్పుకున్నారు. అలా 1978లో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఇక ఆ ప్రభుత్వంలో వరసగా ముఖ్యమంత్రులను మార్చేస్తూ పోయారు. అలా ఎన్టీఆర్ కి గుంటూర్ లో రూమ్మేట్ గా ఉన్న భవనం వెంకట రాం సీఎం అయ్యారు. ఆయన ప్రమాణానికి మద్రాస్ నుంచి ప్రత్యేకంగా పనిగట్టుకుని హైదరాబాద్ రాజ్ భవన్ కి ఎన్టీఆర్ రావడం ఆనాడు అతి పెద్ద సంచలనంగా మారింది. దానికి కారణం రామారావుకు రాజకీయాలు అంటే అనాసక్తి అని అప్పటికే అంతా విని ఉండడం. ఇది జరుగుతున్న టైంలోనే సర్దార్ పాపారాయుడు మూవీలో ఎన్టీఆర్ నటించడం అందులో అల్లూరి సీతారామరాజు పాత్రను ఒక ప్రత్యేక సందర్భంలో పోషించడంతో ఆయనలో ఒక దృఢ సంకల్పం ఏర్పడింది. తాను ప్రజా సేవ చేయాలని కూడా బలమైన భావన కలిగింది అని అంటారు. అది ఆయన స్వయంగా ఊటీ షూటింగ్ లోనే నాటి సినీ పాత్రికేయులకు చెప్పారు కూడా.

**సింపుల్ గా ప్రకటన :**

ఇక 1982 మార్చి 29. చాలా సింపుల్ గా మద్రాస్ నుంచి రామారావు విమానాశ్రయం చేరుకుని హైదారాబాద్ కి వచ్చారు. అక్కడ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అతి కొద్ది మంది మిత్రుల సమక్షంలో తన పార్టీ పేరుని ప్రకటించారు. ఆ సమయం సాయంత్రం. అప్పట్లో మీడియా మాధ్యమం అంటే ఆకాశవాణి మాత్రమే. ఎన్టీఆర్ తెలుగుదేశం పేరుతో పార్టీ ప్రకటన ఆ రోజు సాయంత్రం ఆరుంపావు ప్రాంతీయ వార్తలలో ప్రసారం అయింది. అంతే అది అతి పెద్ద సంచలనంగా మారింది. అంతే జాతీయ స్థాయిలోనూ ప్రకంపనలు రేపింది. అది మొదలు తొమ్మిది నెలల పాటు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్టీఆర్ చైతన్య రథం మీద నిర్వహించిన యాత్ర టీడీపీ ఘన విజయానికి జైత్ర యాత్రగా మారింది. ఒక ప్రాంతీయ పార్టీగా పురుడు పోసుకున్న టీడీపీ సాధించిన విజయాలు ఎన్నో. రికార్డులు ఎన్నో. సంచలనాలు ఎన్నో. ఎన్టీఆర్ అన్న మూడు అక్షరాలు టీడీపీకి ఈ రోజు తారక మంత్రంగా మారి నడిపిస్తున్నాయన్నది అతిశయోక్తి కాదు, అక్షర సత్యం.

# ఏపీలో ఐఏఎస్ అధికారులకు బదిలీలు.. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు వంటి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. ఆ జిల్లాలకు ప్రస్తుతం కలెక్టర్లుగా ఉన్న అధికారులను బదిలీ చేశారు. కొందరికి పదోన్నతులు కల్పించి కొత్త పోస్టుల్లో నియమించారు. ఈ ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయని సీఎస్ వెల్లడించారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ను బదలి చేసి, ఆయన స్థానంలో విశాఖ కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను నియమించారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గా ముట్టింబాకు అభిషిక్త్ కిషోర్ ను నియమించారు. ఇక గుంటూరు జిల్లా కలెక్టర్ గా సమర్థంగా పనిచేస్తు ప్రభుత్వ అభినందనలు అందుకున్న తమీమ్ అన్సారియాను పాఠశాల విద్యాశాఖ డైరెక్టరుగా నియమించారు. గుంటూరు కలెక్టర్ గా సి.ఎం. సాయికాంత్ వర్మ ను నియమించారు.ఇక అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతికి పదోన్నతి కల్పించారు. ఇక ప్రస్తుతం కలెక్టర్లుగా ఉన్న సగిలి షాన్ మోహన్ ను ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (స్వారాజుణదీ) సీఈఓగా నియమించారు. అదేవిధంగా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ ను ఏపీ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. కోనసీమ జిల్లా




జాయింట్ కలెక్టర్ నిశాంతి స్థానంలో ప్రస్తుతం ఎవరినీ నియమించలేదు. కొత్తవారిని నియమించే వరకు ఆ జిల్లా కలెక్టర్ కే జేసీగా ఎఫ్.ఎ.సి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశించింది.ప్రభుత్వం చేపట్టిన తాజా బదిలీలు విస్తృత చర్చకు దారితీశాయి. ముఖ్యమైన జిల్లాలకు కలెక్టర్లను మార్చడం ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. ప్రధానంగా విశాఖ, గుంటూరు కలెక్టర్లను మార్చడమే చర్చకు కారణమవుతోంది. ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న విశాఖకు హదీంద్ర ప్రసాద్ కలెక్టరుగా ఉన్నారు. ఆయనను మార్చి వేరొకరికి బాధ్యతలు అప్పగించడం వెనుక పరిపాలన కారణాలు ఉన్నాయా? లేక వేరే అంశాలు ఏమైనా ఉన్నాయా? అన్న చర్చ జరుగుతోంది. మరోవైపు గుంటూరు కలెక్టరుగా రాజధాని ప్రాంతాన్ని పర్యవేక్షిస్తున్న తమీమ్ అన్సారియాను తప్పించారు. అయితే ఆమెకు అంతకంటే కీలకమైన బాధ్యత అప్పగంచడం విశేషంగా వ్యాఖ్యానిస్తున్నారు

## జగన్ తో కమలం దోస్తీ నిజమేనా? బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డితో బీజేపీకి మంచి సంబంధాలు ఉన్నాయని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బీజేపీ భాగస్వామిగా ఉన్నా, కేంద్ర పెద్దలతో జగన్ సత్సంబంధాలే కొనసాగిస్తున్నారని జరుగుతున్న ప్రచారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ క్లారిటీ ఇచ్చారు. అంతేకాదు మాజీ సీఎం జగన్మోహనరెడ్డి అరెస్టు అయ్యే అవకాశాలపైనా మాధవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ చానల్ నిర్వహించిన డిబేట్ కు ఈ ఆదివారం గెస్ట్ గా వెళ్లిన మాధవ్ అనేక అంశాలపై కుండబద్దలు కొట్టారు. ముఖ్యంగా వైసీపీ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అంశంపై మాధవ్ వ్యాఖ్యలు రాజకీయంగా హీట్ పుట్టిస్తున్నాయి.

ఏపీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కొనసాగాలని మాధవ్ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మరో 30 ఏళ్ల పాటు కూటమి అధికారంలో ఉంటుందని మాధవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఎదురైన ఓ ప్రశ్నకు మాధవ్ బదులిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి భవిష్యత్తు ఎలా ఉండబోతోందనే అంశంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలో జరిగిన తప్పులకు జైలుకు వెళ్లాల్సిందేనని మాధవ్ అభిప్రాయపడ్డారు. దీంతో మాజీ సీఎం జగన్ కు బీజేపీ రక్షణగా నిలుస్తుందనే వాదనకు ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారని వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ సందర్భంగా జగన్ ను బీజేపీ కాపాడుతుందన్న ప్రచారాన్ని మాధవ్ తోసిపుచ్చారు. ఏపీ లిక్కర్ కేసులో కొందరు ఇప్పటికే దొరికారని, ప్రధాన సూత్రధారిని గుర్తించే పనిలో దర్యాప్తు సంస్థలు ఉన్నాయని మాధవ్ వెల్లడించారు. పక్కా ఆధారాలు లభించినప్పుడు చట్టపరమైన చర్యలు తప్పవని మాధవ్ స్పష్టం చేశారు. అరెస్టు అన్నది కేవలం సమయంతో కూడుకున్నది మాత్రమేనని మాధవ్ వ్యాఖ్యానించారు. ఇక ఈ ఇంటర్వ్యూలో పలు అంశాలపై మాధవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

వచ్చే స్థానిక ల

ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఆదేశాలతో ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా పనిచేస్తున్నామని వెల్లడించారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్నామని, స్థానిక ఎన్నికలలో పార్టీ కేడర్ కు విస్తృత అవకాశాలు కల్పిస్తామని మాధవ్ వ్యాఖ్యానించారు. తిరుమల లడ్డూ విషయంలో మరింత విచారణ జరగాలని మాధవ్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే చాలా విచారణలు జరిగినా స్పష్టత రాకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాగా, డిబేట్ లో మాజీ సీఎం జగన్ పై బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మాధవ్ చేసిన వ్యాఖ్యలే వైరల్ అవుతున్నాయి.

### ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ సూపర్ రికార్డ్..

# ఎవరికి అందనంత ఎత్తులో..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో అనేక రికార్డులు సృష్టించిన ఫ్రాంచైజీలలో ముంబై ఇండియన్స్ జట్టు మరో అరుదైన ఘనతని సాధించే దిశగా దూసుకుపోతోంది. గత 18 సీజన్లలో ఇప్పటి వరకు ముంబై టీమ్ మొత్తం 299 టీ20 మ్యాచ్‌లు ఆడుతూ, ఈ జాబితాలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతుంది. ప్రస్తుతం జరుగుతున్న సీజన్‌లోనే 300 మ్యాచ్‌ల మైలురాయిని చేరే తొలి జట్టుగా హార్థిక్ పాండ్యా సేన నిలవడం ఖాయంగా కనిపిస్తుంది. కాగా ఐపీఎల్ లో అత్యధిక మ్యాచులు ఆడిన ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ తర్వాత మరిన్నీ జట్లు కూడా ఉన్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్స్ సైతం అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఫ్రాంచైజీల జాబితాలో కొనసాగుతున్నాయి.

**అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడిన జట్లు:**

ముంబై ఇండియన్స్ – 299
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు – 287
కోల్‌కతా నైట్ రైడర్స్ – 281
చెన్నై సూపర్ కింగ్స్ – 277
ఢిల్లీ క్యాపిటల్స్ – 274

**విజయాల శాతంలో ముంబై దూకుడు:**

300 టీ20 మ్యాచ్‌లు ఆడిన మొట్ట మొదటి ఫ్రాంచైజీ జట్టుగా నిలవనుండటంతో పాటు ఐపీఎల్ జట్లలో చెన్నై సూపర్ కింగ్స్ 56.67 విజయాల

శాతం తర్వాత ముంబై 54.18 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం, ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ రెండూ చెరో ఐదు ఐపీఎల్ ట్రోఫీలతో పాటు రెండు సీఎల్‌టీ20 ట్రోఫీలతో గెలుచుకుని సమంగా ఉన్నాయి. 2020లో చివరిసారిగా ట్రోఫీని గెలుచుకున్న ఈ టీమ్స్, 19 ఎడిషన్ లో 6వ ఐపీఎల్ ట్రోఫీపై కన్నేశాయి.

# ముంబై-కేకేఆర్ మ్యాచ్ లో టాస్ పై అనుమానాలు... నెటిజన్ల ఆగ్రహం

- ముంబై-కోల్‌కతా మ్యాచ్‌లో టాస్ సమయంలో వివాదం
- కాయిన్ కిందపడిన దృశ్యం చూపించకుండానే ముంబై గెలిచినట్లు ప్రకటన
- ప్రసార లోపంపై సోషల్ మీడియాలో అభిమానుల తీవ్ర ఆగ్రహం
- బ్రాడ్‌కాస్టర్, ముంబై యాజమాన్యం ఒకటే కావడంతో ఇలా జరిగిందంటూ ఫ్యాన్స్ అనుమానాలు
- ముందు బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 220 పరుగుల భారీ స్కోరు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో మరో వివాదం రాజుకుంది. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్ (ఎంఐ), కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రసారంలో సాంకేతిక లోపం కారణంగా టాస్ ఫలితం స్పష్టంగా కనిపించకపోవడంతో, ముంబైకి అనుకూలంగా నిర్ణయం వెలువడిందని అభిమానులు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే, ఈ మ్యాచ్‌లో ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా టాస్ కోసం నాణేన్ని గాల్లోకి ఎగరేశాడు. కోల్‌కతా కెప్టెన్ అజింక్యా రహానే 'టెయిల్స్' అని కాల్ చేశాడు. అయితే, నాణెం కింద పడిన సమయంలో మ్యాచ్ రెఫరీ దానిని తీసుకోబోతుండగా, కెమెరా యాంగిల్ ఒక్కసారిగా మారిపోయింది. దీంతో నాణెం హెడ్ పడిందా లేక టెయిల్ పడిందా అనే విషయం ప్రేక్షకులకు కనిపించలేదు. వెంటనే ముంబై ఇండియన్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నట్లు ప్రకటించడం వివాదానికి దారితీసింది. ఈ ఘటనపై అభిమానులు తీవ్రంగా స్పందించారు. "హార్దిక్ టాస్ వేశాడు, కానీ ఫలితం చూడలేదు. అయినా ముంబై గెలిచింది. ఇలాంటి అద్భుతాలు ముంబైకే సాధ్యం" అంటూ ఓ నెటిజన్ ట్వీట్ చేశాడు. మరోవైపు, "ఐపీఎల్ ప్రసార హక్కులున్న సంస్థ (జియో హాట్ స్టార్), ముంబై ఇండియన్స్ యాజమాన్యం (రిలయన్స్) ఒకటే కావడం వల్ల ఇలాంటి అనుమానాలు వస్తున్నాయి" అంటూ మరికొందరు పరస్పర విరుద్ధ ప్రయోజనాల కోణాన్ని ప్రస్తావిస్తూ ఆరోపణలు చేశారు. కాగా, ఈ వివాదంపై ఆటగాళ్లు గానీ, అంపైర్లు గానీ అధికారికంగా స్పందించలేదు. అయినప్పటికీ, సీజన్ ఆరంభంలోనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం పట్ల నెటిజన్లు మండిపడుతున్నారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 220 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ అజింక్యా రహానే (67), అంగ్క్రిష్ రఘువంశి (51) అర్ధశతకాలతో రాణించారు. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ మూడు వికెట్లు పడగొట్టాడు.

### ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఫాలోవర్స్ తగ్గిపోతారు..


# సెహ్వాగ్, అశ్విన్ మధ్య ఇంట్రెస్టింగ్ డిస్కషన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(RCB) వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్(SRH) మధ్య జరిగిన తొలి మ్యాచ్ సందర్భంగా భారత మాజీ క్రికెటర్లు డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్, స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మధ్య సరదా సంభాషణ జరిగింది. ఈ మ్యాచ్‌తో హిందీ కామెంటేటర్‌గా అశ్విన్ ఎంట్రీ ఇచ్చాడు. కొత్తగా హిందీ కామెంట్రీ ప్యానెల్‌లో చేరిన అశ్విన్‌కు సీనియర్‌గా సెహ్వాగ్ కొన్ని కీలకమైన సూచనలు జారీ చేశాడు. ఈ రోజు మనం లాజిక్, ఆలోచనతో కాకుండా మనసుతో మాట్లాడుదాం అంటూ వీరేంద్ర సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. వెంటనే అశ్విన్ మాట్లాడుతూ.. 'మా అమ్మనాన్నలు ఏదైనా మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని, ఆలోచించకుండా ఏదీ అనొద్దని నేర్పించారు.. మీరు మాత్రం దానికి విరుద్ధంగా చెబుతున్నారని తెలిపారు. దానికి సెహ్వాగ్ తనదైన శైలిలో రిప్లై ఇచ్చి నవ్వులు పూయించాడు. అయితే అశ్విన్‌కు యూట్యూబ్ ఛానెల్ ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. అదిరిపోయే ఆన్సర్ ఇచ్చాడు. కొందరు వ్యక్తులు కావాలనే ఆలోచించి మాట్లాడుతారు.. వారు ఏమనుకుంటారంటే.. 'ఈ ఆటగాడికి ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు.. నేను గనుక అతని గురించి నెగటివ్‌గా మాట్లాడితే.. నా ఫాలోవర్లు తగ్గిపోతారు.. అదే పాజిటివ్‌గా మాట్లాడితే.. నా ఫాలోవర్లు మరింత పెరుగుతారని అనుకుంటారని వీరేంద్రుడు చెప్పాడు. దీంతో అక్కడ నవ్వులు చిందించారు. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ సమష్టి ప్రదర్శనతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 201 రన్స్ చేసింది. కెప్టెన్ ఇషాన్ కిషన్(80) హాఫ్ సెంచరీతో రాణించగా, అనికేత్ వర్మ, క్లాసెన్ మెరుపులతో ఎస్ఆర్ హెచ్ భారీ స్కోర్ చేసింది. అనంతరం టార్గెట్ ఛేదించేందుకు దిగిన ఆర్‌సీబీ కేవలం 15.4 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసి ఈజీగా విజయం సాధించింది. దేవదత్ పడిక్కల్(61), విరాట్ కోహ్లీ(69లి) హాఫ్ సెంచరీలతో ఈ గెలుపులో కీలక పాత్ర పోషించారు.

# 'సర్దార్ 2' తెలివైన పని..అంచనాలు పీక్స్ లో!





ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో స్పై థ్రిల్లర్ సినిమాల హవా నడుస్తోంది. –ధురంధర్– రిలీజ్ అయిన దగ్గర నుంచి –ధురంధర్ 2– రిలీజ్ పై ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసారు. ఈ మధ్య కాలంలో ఏ సినిమా రిలీజ్ కోసం ప్రేక్షకులు అంతగా ఎదురు చూసింది లేదు. –ధురంధర్– రిలీజ్ పైనే సర్వత్రా చర్చ జరిగింది. ఆ రకంగా ధురంధర్ అనే స్పై సినిమా ప్రేక్షకుల్లో ఎంత బలమైన ప్రభావాన్ని చూపించిదన్నది అంచనా వేయొచ్చు. ఇటీవలే రిలీజ్‌అయిన –ధురంధర్ ది రివేజ్– ఎంత పెద్ద విజయాన్ని నమోదు చేసిందో తెలిసిందే. దీంతో స్పై సినిమాల గ్రాఫ్ అంతకంతకు మార్కెట్ లో పెరిగింది.

ఒకప్పుడు స్పై సినిమాలంటే కేవలం బాలీవుడ్ మార్కెట్ కే పరిమితమయ్యేవి. కానీ నేడు సీన్ మారింది. పాన్ ఇండియాలో స్పై కథకు ప్రేక్షకులకు అంతే కనెక్ట్ అవుతున్నారు. –ధురంధర్ 2– 1000 కోట్ల క్లబ్ లో వారం వ్యవధిలో చేరడమే అందుకు ఉదాహరణ. గూఢచారి వ్యవస్థ, దేశభక్తి ,హై–వోల్టేజ్ యాక్షన్ అంశాలకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సానుకూల వాతావరణం ఇప్పుడు కోలీవుడ్ స్టార్ కార్తీ నటిస్తోన్న –సర్దార్ 2– చిత్రానికి కొండంత అండగా నిలవబోతోంది. ఇది నిజంగా చిత్ర యూనిట్ తీసుకున్న అత్యంత తెలివైన నిర్ణయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో –సర్దార్– మొదటి భాగం విడుదలైనప్పుడు తమిళంలో మంచి విజయం సాధించినప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. అప్పట్లో స్పై సినిమాలపై ప్రేక్షకులకు ఉన్న అవగాహన , ఆసక్తి పరిమితంగా ఉండటమే అందుకు కారణం. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. –ధురందర్– సిరీస్ తర్వాత స్పై స్టోరీలలోని లోతును, ఆ ఉత్కంఠను తెలుగు జనాలు బాగా ఓన్ చేసుకుంటున్నారు. ఈ క్రేజ్ –సర్దార్ 2– అంచనాలను అప్పుడే పీక్స్‌కు తీసుకెళ్లింది. దర్శకుడు పి.ఎస్. మిత్రన్ –సర్దార్ 2–ను మొదటి భాగం కంటే రెట్టింపు బడ్జెట్ భారీ యాక్షన్ సన్నివేశాలతో తెరకెక్కిస్తున్నారు. –గూఢచారి–గా కార్తీ పర్ఫార్మెన్స్ ఈసారి మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని సమాచారం. –ధురందర్ 2– విజయం అందించిన ఊపుతో? తెలుగు పంపిణీదారులు కూడా –సర్దార్ 2– రైట్స్ కోసం భారీగా పోటీ పడుతున్నట్లు సమాచారం. స్పై జోనర్‌కు ఇప్పుడున్న డిమాండ్‌ను బట్టి చూస్తే? ఈ సినిమాకు తెలుగులో భారీ ఓపెనింగ్స్ రావడం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే కొన్నాళ్ల పాటు సినిమా ఇండస్ట్రీలో స్పై సినిమాల హవానే నడుస్తుంది. ప్రేక్షకులు ఇంటెలిజెన్స్ ఆపరేషన్లు , అంతర్జాతీయ కుట్రల నేపథ్యంలో సాగే కథలను ఇష్టపడుతున్నారు. ఐరన్ వేడిగా ఉన్నప్పుడే దెబ్బ కొట్టాలన్న సామెతలా స్పై సినిమాల ఫీవర్ పీక్స్‌లో ఉన్నప్పుడే ఈ జానర్ చిత్రాలను చేసి కాసులు చేసుకోవచ్చు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com